


నిజాలను నిర్లక్ష్యం చేస్తే అవి రెట్టింపు శక్తితో ప్రతీకారం తీర్చుకుంటాయి

- సర్దార్ వల్లభాయి పటేల్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 104 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (24-07-2022) | పేజీలు : 10

## రామాయపట్నం పోర్టు నిర్మాణంలో వైసీపీ ప్రభుత్వ చిత్తశుద్ధిపై అన్నీ అనుమానాలే

- 10 శాతం భూసేకరణ కూడా పూర్తి కాలేదు
- పోర్టు నిర్మాణానికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవు
- నిధుల లభ్యత కూడా తేల్చకుండా పోర్టు నిర్మాణం ఎలా మొదలుపెడతారు?
- కేంద్రమే నిర్మిస్తామంటే జగన్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు నాన్ మేజర్ ప్రాజెక్టుగా నోటిపై చేసింది?
- కడప స్టీల్ ప్లాంట్ ఎంఓయును గోప్యంగా ఉంచిన మాట నిజం కాదా?
- వైసీపీ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి
- జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



రామాయపట్నం (జనస్వరం) : రామాయపట్నం పోర్టు నిర్మాణం జరిగి నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో చక్కటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయంటే జనసేన పార్టీ స్వాగతిస్తుందని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. కానీ ఈ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో వైసీపీ ప్రభుత్వ వ్యవహార శైలి, ముందుకు వెళ్తున్న తీరుపై అనేక అనుమానాలు ఉన్నాయి. ఈ పోర్టు ద్వారా ఊహించని విధంగా పెట్టుబడులు వచ్చేస్తాయని, యువతకు వేలల్లో ఉపాధి లభిస్తుందని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నిన్న శంకుస్థాపన సందర్భంగా పదేపదే చెప్పుకొచ్చారు. అయినా సందేహాలే. ఎందుకంటే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గురించి, ఆయన చిత్తశుద్ధి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు కదా. వాస్తవంగా పోర్టు నిర్మాణం కోసం 2020 మార్చిలో రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2021 ఫిబ్రవరిలో పనులు ప్రారంభమవుతాయని, 2023 సంవత్సరానికి కల్లా ఫేజ్-1 పనులు పూర్తవుతాయని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. రామాయపట్నం పోర్టు నిర్మాణం కోసం 3,634 ఎకరాలు అవసరమైతే ప్రభుత్వం 3,093 ఎకరాలు సేకరించాల్సి ఉంది. మాకున్న సమాచారం ప్రకారం- పేజ్ 1 పనుల కోసం సుమారు 850 ఎకరాలు అవసరం, అయితే ఈ ప్రభుత్వం భూసేకరణ చేసింది ఇప్పటి వరకు కేవలం 255 ఎకరాలే. అంటే 10 శాతం భూసేకరణ కూడా ఈ ప్రభుత్వం పూర్తి చేయలేదు.

**- నాన్ మేజర్ పోర్టుగా ఎందుకు నోటిపై చేశారు ?**

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం దుగరాజపట్నంలో కేంద్ర ప్రభుత్వమే ఓడరేవు నిర్మిస్తుందని హామీ ఇచ్చింది. గత ప్రభుత్వ కాలంలోనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా మన రాష్ట్రంలో పర్యటించినప్పుడు 3వేల ఎకరాలు సేకరించి ఇవ్వండి సాగరమాల ప్రాజెక్టులో భాగంగా మేము పోర్టు నిర్మిస్తామని చెప్పారు. దీనికి సంబంధించి ప్రభుత్వానికి లేఖలు కూడా రాశారు. తరువాత కాలంలో వైసీపీ అధికారంలోకి వచ్చింది. వైసీపీ ప్రభుత్వ కోరిక మేరకు దుగరాజపట్నం, రామాయపట్నం రెండింటిలో ఏదో ఒకటి ఎంచుకోవాలని చెప్పి కేంద్ర ప్రభుత్వమే

మిగతా 4లో..

## మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే..

# రాష్ట్రాన్ని రక్షించడం ఎవరి తరం కాదు..!

- వైసీపీ పాలన ఎమర్జెన్సీ కంటే దారుణంగా ఉంది.
- అక్కచెల్లెమ్మల పసుపుకుంకుమలు తుడిచేస్తున్న అన్న
- సంపూర్ణ మద్య నిషేధం అని చెప్పి మద్యం ఆదాయాన్ని పెంచుకుంటున్నారు.
- దర్జాగా మద్యం మాఫియా నడుస్తోంది.
- కల్తీ మద్యం దెబ్బకు ఐదువేల మరణాలు
- గడపగడపలో సంపూర్ణ మద్య నిషేధం ఏమైందని ఆడపడుచులు నిలదీయాలి
- విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన ప్రభుత్వం.
- ప్రపంచ బ్యాంకు అప్పుల కోసమే.. అందులోభాగమే స్కూల్స్ మూత ఉపాధ్యాయుల తొలగింపు
- క్షత్రియ సామాజిక వర్గాన్ని ప్రభుత్వం అవమానించింది.
- భీమవరంలో జనవాణి - జనసేన భరోసా కార్యక్రమం అనంతరం మీడియాతో పవన్ కళ్యాణ్



**భీమవరం, (జనస్వరం) :** అన్న వస్తున్నాడు... అక్కచెల్లెమ్మల బతుకుల్లో వెలుగులు నింపుతాడు.. పూర్తిగా మద్యనిషేధం చేస్తాడని మాయ మాటలు చెప్పి మభ్యపెట్టి వైసీపీ నాయకత్వం మహిళల్ని మోసం చేసిందని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. మద్యం రక్కసి రాష్ట్రం నుంచి దూరంగా పారిపోతుందని ఆశతో అన్నకు నమ్మకంగా ఓట్లు వేశారు... అన్న వచ్చాడు. ఏమైంది... మద్యనిషేధం చేస్తానని చెప్పిన అన్నే కల్తీ మద్యం అమ్ముతున్నాడన్నారు.. ప్రభుత్వ మద్యం దుకాణాలు తెరిచి మరి మద్యం సరఫరా చేయడమే అన్న చేసిన ఘన కార్యమని చెప్పారు. మద్యం, ఇసుక.. అన్నిట్లో దోచేస్తూ ప్రశ్నించిన వాళ్ళను వేధించి కేసులు పెడుతున్నారన్నారు. ఎమర్జెన్సీని మించిన పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయని చెప్పారు. వైసీపీ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని ఎవరూ రక్షించలేరన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జనవాణి, జనసేన భరోసా కార్యక్రమం ఆదివారం భీమవరంలో నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించిన అనంతరం పవన్ కళ్యాణ్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రాష్ట్రంలో కల్తీ మద్యం తాగి మూడేళ్లలో సుమారు 5000 మంది వరకు మృతి చెంది ఉంటారని అనధికారిక లెక్కలు చెబుతున్నాయి. ప్రతిరోజు రాష్ట్రంలో ఎక్కడో దగ్గర కల్తీ మద్యం బారిన పడి ఎందరో మృత్యువాత పడుతున్నారు. ఇంటికి అండగా నిలవాల్సిన కుటుంబ పెద్ద కల్తీ మద్యం బారినపడి మృత్యువాత పడుతున్నారు. ఎన్నో కుటుంబాలు రోడ్డు మీదకొస్తున్నాయి. అక్కా చెల్లెమ్మల పసుపు, కుంకుమలు తుడిచి పెట్టేలా పాలన చేస్తున్న అన్న గురించి మీరే ఆలోచించాలి. నడుం బిగించాల్సింది మీరే. ఆడపడుచులు ముందుకు వచ్చి ఈ ప్రభుత్వ దాష్టీకాల మీద కదం తొక్కితే తప్ప మార్పు రాదు. కొత్త మద్యం విధానం మరోసారి తీసుకొచ్చిన ప్రభుత్వం ఈసారి బార్ల విధానంలో సమూల మార్పులు చేసింది. అర్ధరాత్రి వరకు బార్లు తెరుచుకునేందుకు అనుమతులు ఇవ్వడమే కాకుండా, దిగువ స్థాయి వైసీపీ నేతలను ప్రోత్సహించేందుకు మార్పులు, చేర్పులు చేపట్టింది. మద్య నిషేధం పూర్తిగా అమలు పరుస్తామని చెప్పిన వ్యక్తి గత మూడేళ్లలో రూ. 25 వేల కోట్ల ఆదాయాన్ని మద్యం మీద అర్జించాడు. మరో రెండేళ్లలో రూ.30 వేల కోట్ల ఆదాయం రాబట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది. రూ.100లు ఉన్న క్వార్టర్ మద్యం ధరలు రెండింతలపైగా పెంచేశారు. డిజిటల్ చెల్లింపులు చేయాలని కేంద్రం ప్రోత్సహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విచిత్రంగా మద్యం మీద డిజిటల్ చెల్లింపులకు నో చెబుతోంది. అంటే మద్యం మీద వచ్చే ఆదాయం ఎవరి జేబులోకి వెళ్తుంది.. ఎటు వెళుతుంది అన్న లెక్క ఉండకూడదనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిజిటల్ చెల్లింపులు వద్దని చెబుతోంది. దీని వెనుక భారీ కుంభకోణం ఉంది.

**ప్రతి లీటరు మద్యానికి రూ. 5 కప్పం**

మరోపక్క గ్రామాల్లో సైతం బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయి. రాష్ట్రంలో 70 రకాల నకిలీ మద్యం బ్రాండ్లు ఉన్నట్లు అంచనా. ఆదాన్ డిస్టిలరీస్ పేరుతో కల్తీ మద్యం అమ్ముతున్న ప్రభుత్వం ఆ కంపెనీ ఎవరిదో బయట పెట్టాలి. మాకు వచ్చిన సమాచారం మేరకు వైసీపీ నేతల బినామీలు కొందరి పేర్లు బయటికి వస్తున్నాయి. రాష్ట్రంలో ప్రతి లీటరు మద్యం అమ్మకాలపై రూ.5 కప్పం హైదరాబాదులో కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ కప్పం డబ్బులు ఎవరి జేబులోకి వెళ్తున్నాయి? కప్పం తీసుకొని కల్తీ మద్యం తయారు చేస్తున్న కంపెనీలను నియంత్రించే బాధ్యత ప్రభుత్వాన్నిది కాదా? అన్నీ తెలిసి నియంత్రించడం లేదంటే తప్పు ఎక్కడ జరుగుతుంది? అసలు అంతగా పేదల జీవితాలపై ఆటలాడుతున్న వ్యక్తిని

మిగతా 4లో..

## వైసీపీ నాయకునికి అండగా జనసేన నాయకులు



6

## భూ కబ్జాదారులు చేతుల్లో నడిమి వంక కాలువ

### అనంతపురం జనసేన నాయకులు



8

## వీర మహిళలు జనసేన పార్టీని బలపరచాలి



8

# ఉచిత పథకాలు, తాయిలాలతో అభివృద్ధి సాధ్యమా?




ప్రజల జీవన ప్రమాణాలు పెంపుదల సామాజిక అభివృద్ధి సాధన, వ్యక్తిగత అభివృద్ధి కోసం ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పథకాలు ప్రవేశ పెట్టాల్సి ఉంది. ప్రభుత్వం ప్రజాకర్షణ కోసం దాని ఖజానాని దివాళా తీయించడం ఈరోజుల్లో ఎక్కువ అయిపోయింది. పండిట్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రాజెక్టులు, విద్యుత్, రహదారులు ఏర్పాటు కార్యక్రమాలు చేపట్టడం వలన నేడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతీ రాష్ట్రంలో సాగునీరు, త్రాగునీరు కొరత లేకుండా ఉంది. ఆంధ్ర రాష్ట్ర ఉమ్మడి ముఖ్యమంత్రి గా భాద్యతలు చేపట్టిన ప్రకాశం పంతులు ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించి ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరం ఆనకట్ట వంటి నిర్మాణాలు చేపట్టి రాష్ట్రాన్ని సుభిక్షం చేశారు. ఇందిరాగాంధీ హయాంలో "గరీబి హటావో" నినాదంతో ప్రవేశపెట్టి 20 సూత్రాల పథకం వల్ల ప్రజలు విద్యా, ఆర్ధిక, సామాజిక రంగాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధించారు.

ఇక మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు అప్పటి సామాజిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని 1983 లో అధికార పగ్గాలు చేపట్టిన ఎన్టీఆర్ కూడు, గుడ్డ, నీడ కల్పనలో భాగంగా కిలో 2 రూపాయలకే బియ్యం, జనతా వస్త్రాల పథకం, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ప్రవేశ పెట్టి అందరి మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. తరవాత చంద్రబాబు నాయుడు, వైఎస్సార్ ఉచిత పథకాలకు తెరతీశారు. చంద్రబాబు హయాంలో రంజాన్ తోఫా, సంక్రాంతి కానుకలు ఇతర వర్గాల వారికి ఉచిత కానుకలు అందజేశారు. ఈ పథకాలను డీలర్లు సొమ్ము చేసుకున్నారనే అభియోగం ఉంది. కావలసినవి తోఫాలు, కానుకలు కావు వేళకు నాణ్యమైన సరుకులు. కావాల్సినవి పసుపు కుంకుమ కాదు, ప్రజల కోసం అభివృద్ధి పనులు కావాలి.

ఇక వైఎస్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమే అయినా, ఈ పథకం అమలులో అనేక లోపాలు ఉండడంతో ఆసుపత్రుల యాజమాన్యాలు సొమ్ముచేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. "పేరు గొప్ప ఊరు దిబ్బ" అన్న చందంగా పథకాలకు తండ్రి, కొడుకుల పేర్లు పెట్టుకుని, ప్రజల సొమ్ము ప్రయివేటు పరం చేస్తున్నారు. ఇక ప్రస్తుత ప్రభుత్వం చాలా ఉచిత పథకాలను ప్రవేశ పెట్టింది. అమ్మఒడి, చేయూత, వృత్తిదారులకు, కళాకారులకు చేయూత, పింఛన్లు పెంపుదల, రైతు భరోసా వంటి పథకాలు మంచివే. అయితే ఈ పథకాలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పుడు పూర్తి స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలి. ఈ ఉచిత పథకాలు మరియు తాయిలాలు కోసం ప్రభుత్వం, మౌలిక సదుపాయాల కోసం, విద్య కోసం మరియు వివిధ కార్పొరేషన్ల నుండి నిధులను బదిలీ చేసుకుంటుంది. పైగా ఇచ్చే తాయిలాలు కూడా తమ వారికే లబ్ది చేకూరేవిధంగా,తమకి అక్కరలేని వర్గాలకు అందకుండా పక్షపాత ధోరణి తో వ్యవహరిస్తోంది. తెలియక సామాన్య ప్రజలు మోసపోతున్నారు. ఏపీలో కరోనా వ్యాప్తి మొదలయ్యాక క్షిణించడం మొదలు పెట్టిన ఆర్ధిక పరిస్థితిలో ఇప్పటికీ ఏ మార్పు లేదు. అప్పట్లో జీతభత్యాలు ఇచ్చేందుకు కూడా డబ్బుల్లేకపోవడంతో సగం చెల్లింపులే చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికీ దాదాపు అదే పరిస్థితుల్లో ఉంది. కాకపోతే ఆలస్యంగా చెల్లింపులు పూర్తి చేస్తున్నారు.అయినా రాష్ట్రంలో సంక్షేమ పథకాల పందేరం మాత్రం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది.ఈసారి పింఛన్ ఎప్పుడిస్తుందో తెలియని పరిస్థితి.

"కూసే గాడిద వచ్చి మేసే గాడిదని చెడగొట్టినట్లు" కష్టపడి సంపాదించ కునే వాడికి సోమరి చేసే విధంగా ప్రభుత్వం తాయిలాలు ప్రకటించడం ఆహ్వానించదగ్గది కాదు. విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా దీవెన, కానుకలు ఇవ్వడం ఎంత వరకు సబబు. ఒక చేత్తో ఇచ్చి, మరొక చేత్తో లాక్కోడం విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం పాటిస్తున్న విధానం. ఒక చేత్తో ఇస్తున్నారు మరో చేత్తో లాక్కుంటున్నారు. రైతుకు కావాల్సింది గిట్టుబాటు ధర మరియు సరైన సమయానికి ఎరువులు అనే భరోసా అంతే కానీ ఊరకనే ఇచ్చే సొమ్ము ఏమాత్రం కాదు. రైతుకి ప్రతి సంవత్సరం 7500 ఇస్తున్నాడు. కానీ, గిట్టుబాటు ధర లేక, దళారీల వ్యవస్థతో ఏకరాకు దాదాపుగా 20వేల రూపాయల నష్టపోతున్నాడు. మత్స్యకార భరోసా అని సొమ్ములు ఇచ్చి, డీజిల్ మీద పన్నులు పెంచి ఇచ్చిన సొమ్ము లాగేస్తున్నారు. ఆసరా, భరోసా, కానుక, తోఫా అని పేర్లు పెట్టి ఇచ్చినవన్ని కరెంటు, బస్సు, పెట్రోల్ చార్జీలు పెంచి లాగేస్తున్నారు

నేతన్న హస్తం అని ఇచ్చి, నూలు రేట్లు పెంచి కుడి చేత్తో ఇచ్చి ఎడమ చేత్తో లాగేస్తున్నారు. వాహన మిత్ర పేరుతో రూపాయి ఇచ్చి, పెట్రోల్ చార్జీలు, జరిమానాలతో రెండు రూపాయలు లాగేస్తున్నారు.. వీటి వలన ప్రజలపై చెడు ప్రభావం పడుతుంది,ఎప్పుడు ప్రభుత్వం ఉచితానుచితాలు ఇస్తుందా అని ఎదురుచూస్తు కష్టపడటం మానేసే రోజులు ముందు ఉన్నాయి.వీటి వలన ప్రజలపై చెడు ప్రభావం పడుతుంది. ఎప్పుడు ప్రభుత్వం ఉచితానుచితాలు ఇస్తుందా అని ఎదురుచూస్తు కష్టపడటం మానేసే రోజులు ముందు ఉన్నాయి.

సాధారణంగా ఏ రాష్ట్రంలో అయినా అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమానంగా పరుగులు తీయిస్తామని ప్రభుత్వాలు చెబుతుంటాయి. అయితే వీటి అమల్లో కీలకమైన ఉద్యోగుల జీతభత్యాలను పెండింగ్ లో పెట్టి వాటిని పరుగులు తీయించే దుస్సాహసం ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయదు. ఎందుకంటే ప్రభుత్వ పాలన కానీ, పథకాల అమలు కానీ చేయాలంటే తిరిగి అదే ఉద్యోగులు ప్రభుత్వం కూడా చేయదు. ఎందుకంటే ప్రభుత్వ పాలన కానీ, పథకాల అమలు కానీ చేయాలంటే తిరిగి అదే ఉద్యోగులు తప్పనిసరి కాబట్టి. కానీ ఏపీలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంటోంది. తీవ్ర ఆర్ధిక సంక్షోభం ఉన్నా లెక్కచేయకుండా సంక్షేమ పథకాల వైపు ప్రభుత్వం పరుగులు తీస్తుంది. గతేడాది అధికారంలోకి వచ్చేందుకు వైసీపీ ఓటర్లకు ఎన్నో హామీలు గుప్పించింది. వాటన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేయాలని ఆదేశాలు ఇస్తున్నారు. ఉన్న వాటికి తోడు నెలకో కొత్త పథకం జాబితాలో వచ్చి చేరుతోంది. హామీ ఇచ్చిన పథకాలకు తోడు ఎప్పటికప్పుడు తోచిందే తడవుగా కొత్త పథకాలను కూడా ప్రకటించేస్తున్నారు. దీంతో రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి తలకిందులవుతోంది. ప్రభుత్వం ఇలా ఉచిత పథకాల పేరుతో ధనం వెదజల్లుతుంటే, ఆ మొత్తాన్ని సాధారణ పౌరులే తిరిగి చెల్లించాలి. ఎప్పుడు పన్నులు ధనవంతులే చెల్లించరు, పేదవారు కూడా అగ్గిపెట్టెలు నుండి వజ్రాల వరకు పన్నులు చెల్లించవలసి ఉంటుంది. ఓట్ల రాజకీయం పక్కనపెట్టి డోర్ టూ డోర్ సర్వే నిర్వహించి అర్హులకు పథకాలు అందేవిధంగా ప్రయత్నించాలి.అంతే కాకుండా ప్రజలు సోమరితనం వైపు దృష్టి సారించకుండా బ్రతకడం నేర్చుకునే విధంగా ప్రభుత్వం అవగాహన కల్పించకుంటే ఉచిత పథకాలు అందించే రాష్ట్రాలు "వెనిజులా "దేశంలా మారే ప్రమాదముందని మేధావులు హెచ్చరిస్తున్నారు.

## ఎడిటోరియల్

రాజకీయ పార్టీలు ఓటరు యొక్క విధేయత గెలవడానికి ఎన్నికల సమయానికి లేదా ఎన్నికల ముందు ఉచిత పథకాలను ప్రారంభిస్తున్నాయి. ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి అంతే కానీ ఉచిత పథకాలపై కాదు. నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్‌యూఈపీఏ) వారు కూడా ఉచిత పథకాలు అంత మంచివి కాదు అని పేర్కొన్నారు. దీంతో ఇదంతా ఓ ఫాల్స్ ప్రెస్టేజ్ వ్యవహారంగా మారిపోతోంది. సాధారణ ప్రజలకు అభివృద్ధిని అందించడంలో పార్టీలు మరియు ప్రభుత్వాలు విఫలమవడం "ఫ్రీబీస్" యొక్క దృగ్విషయానికి దారితీసింది. ఉచిత పథకాల వలన ప్రభుత్వ వ్యయం పెరుగుతుంది. దీని మూలంగా లోటు పెరుగుతుంది. అవసరమైన పనులకు, ప్రాజెక్టులకు నిధులు సరిపోవు. ఉచిత పథకాలు మరియు సబ్సిడీలు అధికంగా ఇస్తే అది పరోక్షంగా ప్రజల దగ్గర ఉండే డబ్బును పెంచుతుంది, ప్రజలు అనవసరంగా డబ్బు ఖర్చు చేయడం ప్రారంభిస్తారు, ఇది డిమాండ్ %--% సరఫరా అసమతుల్యత గొలుసుకు దారితీస్తుంది, డిమాండ్ పెరుగుతుంది కాబట్టి ధరలు పెరుగుతాయి మరియు ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థకు మంచిది కాదని మనకు తెలుసు.

ప్రజలకు కావాల్సింది ఉపాధి, నాణ్యమైన సరుకులు, మేలు రకం ఎరువులు, ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్య అంతే కానీ ఉచిత పథకాలు, తాయిలాలు కావు.

పురాణాల్లో బాగా ప్రాచుర్యం ఉన్న ఉచితాల గురించి ఒక సన్నివేశాన్ని మీకు వివరిస్తాను. కృష్ణుడు ధర్మరాజుని ఒక రాజ్యానికి తీసుకు వెళ్ళాడు. ఆ రాజ్యం మహాబల చక్రవర్తి పాలనలో ఉండేది. అక్కడ ఒకరి ఇంట్లోకి వెళ్లి నీళ్లు అడిగారు. ఆ ఇంటిలోని ఆమె వారికి బంగారు గ్లాసులో నీళ్లు ఇచ్చింది. వారు తాగేసాక ఆమె ఆ గ్లాస్ ను బయట విసిరేసింది! ధర్మరాజు ఆమెతో.. ఏంటమ్మా బంగారాన్ని దాచుకోవాలి కానీ ఇలా వీధిలో పడేస్తే ఎలా? అని చెప్పడంతో ఆమె మా రాజ్యంలో ఒక్కసారి వాడిన వస్తువును మళ్ళీ వాడము అని బదులు చెప్పి లోనికి వెళ్ళిపోయింది!!! ఆ రాజ్యపు సంపదను గురించి ఆలోచిస్తూ ఆశ్చర్యపోయాడు ధర్మరాజు. ఇక రాజును కలవడానికి ఇద్దరు వెళ్లారు. రాజా.. ఈయన ప్రపంచంలోనే ఎక్కువ ధర్మాలు చేసిన వ్యక్తి. పేరు ధర్మరాజు అని చెప్పాడు. అయినా ఆ రాజు ధర్మరాజు ముఖం కూడా చూడలేదు సరికదా కృష్ణుడితో ఇలా అన్నాడు. కృష్ణా%”% మీరు చెప్పిన విషయం సరే కానీ నా రాజ్యంలో ప్రజలకు సరిపడా పని ఉన్నది, అందరి దగ్గరా సంపద బాగా ఉన్నది, నా రాజ్యంలో అందరికి కష్టపడి పనిచేయడం ఇష్టం, ఇక్కడ బిక్షం తీసుకోవడానికి ఎవరూ సిద్ధంగా లేరు. అందువల్ల దానధర్మాలకు ఇక్కడ తావులేదు, ఇక్కడ ఎవరికీ దానాలు తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఈయన రాజ్యంలో బీదవాళ్లు ఎక్కువగా ఉన్నట్టు ఉన్నారు.. అందుకే అందరూ దానాలు అడుగుతూ వస్తున్నారేమో ఈయన రాజ్యంలో అంతమందిని పేదవారిగా ఉంచినందుకు ఈ రాజు మొఖం చూడాలంటే నేను సిగ్గుపడుతున్నాను అన్నారు! తన రాజ్యస్థితిని తలచి సిగ్గుపడి తల దించుకున్నాడు ధర్మరాజు! సహాయం అనే పేరుతో ప్రజలు అడుక్కుతినేలా మార్చడం.. ఉచితం అనే పేరుతో ప్రజలను సోమరులుగా మార్చిన దేశం ఎప్పటికైనా తల దించుకోవాల్సిందే అని చక్కగా వివరించారు.

#Written By
గణేష్ నాయుడు టంకాల
ట్విట్టర్ ఐడి : @SingleHand_gani

# అధ్వాన్నమైన రోడ్లపై పడి ప్రజల ప్రాణాలు పోతున్నాయి

## కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం 63వ రోజున మూలాపేట యాదవ వీధిలో నిర్వహించారు. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని పలుకరించి సమస్యల అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధ్వాన్నంగా మారిన రోడ్ల పరిస్థితిపై మూడు రోజులపాటు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ క్యాంపెయిన్‌లో పార్టీ శ్రేణులతో పాటు సాధారణ ప్రజలు కూడా పాల్గొన్నారన్నారు. నిన్న జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో వైసిపి సభ్యులే రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, జిల్లాలో అనేక ఉదాహరణలు తెల్పుతూ ప్రతి చోట రోడ్డుపై పడి ప్రజలు మరణిస్తున్నారని, ఈ రోడ్లపై నడుస్తూ గడపగడపకు వెళ్ళలేక పోతున్నామని తెలిపారన్నారు. రెండు రోజుల కిందట నెల్లూరు నగరంలో సైతం కె.వి.ఆర్ పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డుపై గుంతలు తప్పించబోయిన ఆటోలో నుండి ఖాదరమ్మ అనే ముస్లిం మహిళ రోడ్డు పైబడి చికిత్స పొందుతూ మరణించిందన్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా కూడా వైసీపీ ప్రభుత్వంలో కనీస చలనం లేదని, ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా పవన్ కళ్యాణ్‌ని గెలిపించుకోవడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు వాటర్, భోజనం పంపిణీ

**గన్నవరం (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పి.గన్నవరం నియోజకవర్గం యర్రంశెట్టివారిపాలెం ప్రాంత పరిధిలో లంక గ్రామాలకు వరద నేపధ్యంలో చుట్టుముట్టిన వరద నీటితో బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రజలకు గుప్పెడు మెతుకులు కరువయ్యాయి. బాధిత ప్రజలకు సకాలంలో ఆహార పొట్లాలను పంపిణీ చేయడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారనే ఆవేదన ప్రజల నుండి వ్యక్తమవుతుంది. ఈ విపత్తును చూసి జనసేనాని పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు యర్రంశెట్టివారి పాలెం గ్రామ ఉపసర్పంచ్ నారిన సతి పండు, సుంకర కొండ సహాయంతో సర్పంచ్, జనసైనికులు ఆధ్వర్యంలో రెండో రోజు లంకల గన్నవరం గ్రామంలో ముంపు ప్రాంతాల్లో ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.



# వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

## ఎంపీటీసీ అనురాధ డిమాండ్



**రాయవరం, (జనస్వరం) :** రాయవరం మండలం చెల్లూరు గ్రామ పరిధిలో కోరంగి కాలువ ఎడమ గట్టు కొంత మేర కోతకు గురై పై నుండి నీరు పొర్లి ప్రక్కన వున్న నాట్లు వేసిన పొలాల్లో చేరి పొలాలు మునిగినవి. కాలువ గట్టు అక్కిలేరు దగ్గరలో పై నుండి పొర్లి గండి పడే అవకాశం వుంది అని ఈ విషయంపై చెల్లూరు గ్రామ జనసైనికులు ఇరిగేషన్ ఏఈకి ఫోన్ ద్వారా సంప్రదించగా వాటర్ ఫ్లో తగ్గించాము. వాటర్ లెవెల్ తగ్గిన వెంటనే ఇసుక బస్తాలు వేసి గండి పడకుండా చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ - 1 గొల్లపల్లి అనురాధ మాట్లాడుతూ వరదల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే పూర్తి సహాయం చేయాలని ఆయన డిమాండ్ చేసారు.

# సీజీ రాజశేఖర్ ఆధ్వర్యంలో జనసేన ప్రజా పోరాట యాత్ర



**పత్తికొండ (జనస్వరం) :** వెల్దుర్తి మండలంలోని గ్రామాల్లో జనసేన నాయకుడు నాయకుడు సీజీ రాజ శేఖర్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ జనసేన ప్రజా పోరాట యాత్ర ద్వారా, ఈరోజు బుక్కాపురం, కలగొట్ల, కృష్ణాపురం, గ్రామాలలో అనేక సమస్యలు కళ్ళారా చూశామని, గ్రామాలలో ఈ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి, వచ్చిన తర్వాత గ్రామాలలో తాగునీరు చాలా ఇబ్బందికరంగా ఉందని, గ్రామస్తులు చెబుతున్న ఆవేదన బాధ మాకు అర్థమైంది, కానీ ప్రభుత్వంలో ఉన్న నాయకులకు ఎందుకు అర్థం కావడం లేదన్నారు. ప్రజలు తాగు నీటి కోసం ఇబ్బంది బాధపడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే శ్రీదేవి గారు ఇచ్చిన హామీ ప్రకారం ఈ గ్రామస్తులు సమస్యలు తీర్చాలని జనసేన పార్టీ తరపున కోరుతున్నామన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవ స్థ చాలా అధ్వానంగా ఉన్నాయని, వీటి పైన దృష్టి పెడితే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల నాయకులు, పుల్లగుమ్మి పరమేష్, ఆగిపోగు నాగరాజు, నాయకల్ బాబ్జి, బడల్లా ఆదెన్న, జనసేన నాయకులు కాల్వ భాస్కర్, గద్దల రాజు, చాకలి నాగేశ్వరరావు, ఈడిగ చిరంజీవి, నరసింహుడు, ఆది, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మురికి నీరుతో ముప్పుకి గురవుతున్నా పట్టించుకోని అధికారులు..!!



**పిఠాపురం (జనస్వరం) :** కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనసేన పార్టీ ముంపు ప్రాంతాలలో పర్యటనలో భాగంగ స్థానిక జీవనగరం 25వ వార్డులో పర్యాటించిన జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి. కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ప్రభుత్వాలు మారతాయి, ప్రజా ప్రతినిధులు మారతారు కాని మా పరిసరాలు, మా పరిస్థితి మారడం లేదని, వర్షం కురిస్తే మా ప్రాంతమంతా పది సంవత్సరాలుగా మురికి మయం అవుతుందని పిఠాపురం టౌన్ 25వ వార్డు జీవనగరం ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మాకినీడి శేషకుమారి మాట్లాడుతూ తక్షణమే చర్యలు చేపట్టకపోతే మున్సిపల్ ఆఫీసు ఎదురుగా బైటాయిస్తానని హెచ్చరించారు. ఈసమస్యలను అధికారులు, స్థానిక శాసనసభ్య సభ్యులు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యేవరకు మీ పక్షాన పోరాడతాని హామి ఇచ్చారు. ఎన్నికల్లో నేను ఉన్నానని, నేను ఉంటాను, నేను విన్నాను అని మాయ మాటలుపలికి ఓట్లు దండుకుని ప్రజలను మురికి నీటిలో వదలి వెళ్ళడం, ప్రజలు మా పరిసరాలు కొంపు కొడుతున్నాయని గగ్గోలు పెడుతుంటే ఏమి విన్నారని ఏళ్ళ సమస్యలు ఇప్పటి వరకు సరి చేలెకపోవడం మాట తప్పడం కాదా ? అని ప్రశ్నించారు. చిన్న సమస్య డ్రైనేజీ తియ్యడానికి వీలు కాకపోతే ట్యాంకర్ ద్వారా బయటికి పంపించాలని అధికారులను నిలదీయకపో పోవడం మడం తిప్పడం కాదా మీకు చేతకాక పోతే పక్క మున్సిపాలిటీని సలహా తీసుకుని పని చేయండని ఘాటుగా విమర్శలు గుప్పారు. గత శాసన సభ్యులు ఎస్ వి.యస్.న్ వర్మ కోట్లు నిధులు తెచ్చాను పట్టణ డైలెప్ మెంటుకి అని గొప్ప ప్రసంగాలు చేసారు. కానీ మార్పు అభివృద్ధి ఏది అని ఆమె అన్నారు. అధికారులు ఆఫీస్ కే పరిమితం కాకుండా వార్డులో పర్యటించి తక్షణమే మురికి నీరు బయటి పంపించే ఏర్పాట్లు చేయాలని వర్షాల కాలంలో సీజనల్ వ్యాధులు వస్తాయని తెలిసికూడా అధికారు ఇలా నిర్లక్ష్యం చేయడాన్ని తప్పుపట్టారు. కరోనా లాంటి వైరస్ లు మలేరియా, డెంగీ ఊరికినే రావని, ఇలాంటి తప్పిదాలు వలనే వస్తాయన్నారు. పుణ్యమంతుల సూర్య నారాయణ మూర్తి, పబ్బిరెడ్డి దుర్గా ప్రసాద్, కసిరెడ్డి నాగేశ్వరరావు, తోట సతీష్, నామ శ్రీకాంత్, నామ సాయి గోపు సురేష్, యండ్రపు శ్రీనివాస్, గొల్లపల్లి గంగ, కందా సోమరాజు, వినుకొండ అమ్మాజీ, వినుకొండ శిరీష, ప్రజలు జనసైనికులు నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నారీస్వరం

## మహిళా శక్తికి తార్కాణం
## 2వ రాష్ట్రపతి "ద్రౌపది ముర్ము"

రాజకీయ రంగంలో తమదంటూ విశిష్టమైన స్థానాన్ని సొంతం చేసుకున్న శక్తి వంతమైన మహిళలు ఎందరో ఉన్నారు, ఎందరినో ప్రభావితం చేయగలిగే ప్రస్థానం కొందరిది. వారిలో ఒకరు నేడు 15వ రాష్ట్రపతిగా ఎన్నికైనా శ్రీమతి ద్రౌపది ముర్ము దేశంలో మొట్ట మొదటి సారిగా ఒక గిరిజన మహిళ, మహిళల్లో 2వ రాష్ట్రపతిగా ఎన్నికవ్వటం మహిళా శక్తిని తెలియచేసే చరిత్రాత్మక ఘట్టం. న స్త్రీ స్వతంత్రమర్హతి అని మన ధర్మం చెప్పినా వంటింటి కుందేలుగా చూస్తున్నా ఎన్నో విజయాలు సాధించి అది తప్పని ఋజువు చేస్తూనే ఉన్నారు. చేస్తూనే ఉంటారు. ఏ రంగ మైనా సమ ర్థత, అంకిత భావం, చిత్త శుద్ధి, క్రమ శిక్షణ అనే ఉత్క్యున్నత స్థానానికి ఎదిగేలా చేస్తాయి.

ఒడిశా రాష్ట్రంలోని మయూర్‌భంజ్ జిల్లా కుసుమీ బ్లాక్‌లో ఊపర్‌బేడా గ్రామంలో జన్మించిన ద్రౌపది ముర్ము వెనుక బడిన ఆదివాసీ గిరిజనుల నుండి విద్యాధికురాలు అవ్వటం వివిధ రంగా లలో ఆమెకు అవకాశాలను తెచ్చి పెట్టాయి. ఆడపిల్లలకు చదువులేం దుకు, చదివి ఏం చేయగలవు అని హేళన చేసే పరిస్థితులు అధికం గా ఉండే ఆదివాసీల తెగ నుండి డిగ్రీ పూర్తి చేసి ఒక అధ్యాపకురాలి గా మారటం అలాంటి ప్రశ్నల న్నింటికీ జవాబు చెప్పినట్లయింది. ఒడిశా ఇరిగేషన్, పవర్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్ గా కొంతకాలం పనిచేశారు తర్వాత రాయ్‌రంగ్‌పుర్ లోని అరబిందో ఇంటిగ్రల్ ఎద్యుకేషన్ సెంటర్‌లో అధ్యాపకురాలుగా పనిచేస్తూ బీజేపీ ఎస్‌టీ మోర్చా మెంబర్ చేరటం, భాజపా ఎస్‌టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలుగా, బీజేపీ మోర్చా సభ్యురాలు (జాతీయ కార్యదర్శి) గా రాజకీయాల్లో తన ప్రయాణం కొనసాగించారు. ఆమె రాజకీయ జీవితానికి తొలి అడుగులు గ్రామ పంచాయితీ కౌన్సిలర్‌గా ఎన్నిక అవ్వటంతోనే మొదలయ్యాయి. తర్వాత రాయ్‌రంగ్‌పుర్ ఎన్‌ఏసీ వైస్‌చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. తర్వాత ఒడిశా అసెంబ్లీకి 2 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక, ఒక సారి ఉత్తమ ఎమ్మెల్యేగా ఎంపిక అయ్యారు. రవాణా ,మత్స్య, పశుసంవ ర్ధక శాఖలకు మంత్రిగా పని చేశారు, ఝార్ఖండ్ రాష్ట్రానికి తొలి మహిళా గవర్నర్‌గా, ఇప్పుడు అశేష భారతావని ప్రధమ పౌరురాలిగా అత్యున్నత పదవిని అధిరోహిం చారు. ఆమె జీవితంలో విజయాల పరంపర మాత్రమే లేదు గరళాన్ని గుండెల్లో దాచుకుంటూ పెను విషాదాన్ని ఓ వైపు మోస్తూ జీవితం గడిపారు. ఆరేళ్లలో ద్రౌపది ముర్ము తన భర్త, ఇద్దరు కుమారులు, తల్లి, సోదరులు భౌతికంగా దూరం అవటం తీరని విషాదమే ప్రజా జీవనంతో అనుబంధాన్ని పెంచుకుని అతి సాధారణ జీవితాన్ని గడు పుతూ ఆధ్యాత్మిక చింతన పెంచుకొని బ్రహ్మ కుమారీల సాంగత్యంలో గడుపుతుంటారు.

గిరిజన కుటుంబం నుంచి వచ్చి దేశానికి రాష్ట్రపతిగా అత్యున్నత పదవికి చేరుకోవడం నల్లేరు పై నడక కాదు, ఆమె జీవితంలో, రాజకీయంలో ఎంతో క్రమశిక్షణ పాటిస్తేనే ఇంతటి స్థానం పొందటం సాధ్యం అయింది. రాష్ట్రపతి పీఠాన్ని అధిరోచించే తొలి ఆదివాసీ మహిళగా 64 ఏళ్ల ద్రౌపది ముర్ము మంత్రిగా, ఝార్ఖండ్ గవర్నర్‌గా సేవలు అందించిన అనుభవంతో, ప్రతీ విషయాన్ని తోతైన అధ్యయనం చేసి, నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా పేరున్న ద్రౌపది ముర్ము దేశాధ్యక్షురాలిగా తన దైన ముద్ర తప్పక వేసుకుంటారు ప్రతీ విషయాన్ని తోతైన అధ్యయనం చేసి, నిర్ణ యాలు తీసుకునే ద్రౌపది ముర్ము ఈనెల 25 న రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. భారత్‌కు స్వాతంత్ర్యం సిద్దించిన 75 ఏళ్లు తర్వా త, ఒక గిరిజన వ్యక్తి రాష్ట్రపతి పదవికి ఎంపిక కావటం, దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పుట్టిన పిన్న వయస్కురాలిగా రాష్ట్రపతి అయిన తొలి వ్యక్తిగా, రెండవ మహిళా రాష్ట్రపతిగా కూడా ఘనత సాధించారు.

గ్రామ పంచాయితీ కౌన్సిలర్‌గా మొదలై ఇంతింతై వటుడింతై అన్నట్లు అసమానంగా, అజేయంగా దేశంలోనే అత్యున్నత స్థానం అధిరో హించి 130 కోట్ల మంది దేశ ప్రజలు "ఆజాదీ కా అమృత్ మహొూత్సవ్" జరుపుకుంటున్న వేళ గిరిజన మహిళ రాష్ట్రపతి పదవికి ఎన్నిక అవటం గర్వ కారణం మహిళలు సాధించలేనిది ఏదీ లేదు అనటానికి ఆమె జీవితమే నిదర్శనం.

– టీం నారీస్వరం

# మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే.. రాష్ట్రాన్ని రక్షించడం ఎవరి తరం కాదు..!

(మొదటిపేజీ తరువాయి)

ఆడపడుచులు ఎలా నమ్మారు? అన్నగా ఎందుకు భావించారు ? అడ్డగోలుగా మద్యం అమ్ముతూ మన బతుకులను ప్రభుత్వమే ఛిద్రం చేస్తోంది. ఈసారి ప్రతి ఇంటి నుంచి అమ్మ, అక్క, చెల్లెలు నడుం బిగించాల్సిన సమయం వచ్చింది. ఒకసారి ఆలోచించండి. అన్న పాలన ఎంత దారుణంగా ఉందో మీకే అర్థం అవుతుంది.

**రాష్ట్రంలో విద్యా రంగం దిగజారిపోతోంది.**

విద్యా రంగం మీద దాదాపు రూ.55 వేల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్న ప్రభుత్వం దాని లెక్కలు బయటకు తీయాలి. నాడు – నేడు, అమ్మ ఒడి అంటూ రకరకాల పేర్లు పెట్టి లెక్కలు చెప్పే ప్రభుత్వం విద్యార్థుల ఉత్తీర్ణతలో ఎందుకు వెనుక బడింది. విజన్ సంస్థ దేశంలో విద్యా రంగం అభివృద్ధి మీద కృషి చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ పేరు ఎక్కడ లేదు. డిగ్రీ చదివి ఉద్యోగం తెచ్చుకోని యువత రాష్ట్రంలో ఎక్కువవుతున్నారు. మూడేళ్లలో 36 ఉద్యోగాలు ఇచ్చిన గొప్ప ప్రభుత్వం ఇది. యువత నిరుద్యోగితలో రాజస్థాన్, బీహార్ సరసన ఆంధ్రప్రదేశ్ నిలిచిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విద్యా రంగంలో జీవో నెంబర్ 117 తీసుకొచ్చి విద్యా వ్యవస్థను పూర్తిగా అయోమయంలో పడిపారు. విలీనాల పేరుతో పాఠశాలల విద్యార్థులకు యాతన మిగిల్చారు. స్కూల్ ఎడ్యుకేషన్ ఆరు రకాలుగా విభజిస్తూ తీసుకొచ్చిన జీవోలో పూర్తిగా విద్యావ్యవస్థను తికమక పరిచారు. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ప్రతి 25 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలి. అయితే ప్రస్తుతం విలీనాల పేరుతో విద్యారంగం అస్తవ్యస్తం కావడంతో ఇరుకు తరగతుల్లో చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. టీచర్ల సంఖ్యను ఒక కుట్ర ప్రకారం... ముఖ్యంగా ప్రపంచ బ్యాంకు నుంచి తీసుకున్న అప్పు నిబంధనల మేరకు "సాల్ట్" పాలసీను అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగానే ప్రపంచ బ్యాంకు చెప్పినట్లుగా టీచర్ల సంఖ్యను తగ్గించారు. మరో పక్క ఎయిడెడ్ స్కూల్స్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు. ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన ఏ పాలసీ కూడా సరిగా లేదు. ఆడపిల్లలకు కనీసం స్కూళ్లలో మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి ఉందంటే ఎటు వెళ్తున్నామో గుర్తించండి. అన్నొచ్చాడు.. మామయ్య వచ్చాడు అని మీరు పిలిపించుకోకండి. మేం మిమ్మల్ని ఆప్యాయంగా పిలిచిన రోజు అప్పుడు మీరు విజయం సాధించినట్లు

**చిత్తశుద్ధి ఉంటే భోపాల్ ను స్ఫూర్తిగా తీసుకోండి**

జనవాణి కార్యక్రమంలో ఎన్నో సమస్యలు నా దృష్టికి వచ్చాయి. గతంలో నేను పరిశీలించిన భీమవరం డంపింగ్ యార్డు సమస్యతో పాటు వివిధ పట్టణాలు, గ్రామాల్లో డంపింగ్ యార్డుల సమస్యలు నా దృష్టికి వచ్చాయి. చెరువులు, కుంటలు ఇతర ప్రాంతాల్లో చెత్తను ఇష్టానుసారం డంపింగ్ చేయడంతో తాగునీరు కలుషితమవుతోంది. గోదావరి జిల్లాలో కూడా మూత్రపిండాల వ్యాధులు ఎక్కువవుతున్నాయి. డంపింగ్ యార్డ్ సమస్యను అత్యంత చాకచక్యంగా పరిష్కరించిన భోపాల్ నగరం స్ఫూర్తిగా తీసుకోండి. మీలో చిత్తశుద్ధి ఉంటే ప్రతి జిల్లాలోనూ డంపింగ్ యార్డుల సమస్యలను తీర్చండి. తుందుర్రు ఆక్వా ఫ్యాక్టరీ కాలుష్యం మీద కూడా నా దృష్టికి సమస్యను తీసుకువచ్చారు. అవినీతి, దోపిడీ విషయాలతోపాటు వంతెనలు, రోడ్ల సమస్యలు నా దృష్టికి వచ్చాయి. ఆడపడుచుల స్వయం సహాయక సంఘాల సమస్యలు తెలుసుకున్నాను. రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పించడానికి మీకు ఎందుకు మనసు రాదు. మీ జేబులో డబ్బులు రూపాయి తీయడానికి మీకు ఎలాగూ మనసు ఒప్పదు. కనీసం ప్రజాధనం నుంచి అయినా ఖర్చు పెట్టండి.

**యువతను గంజాయి మత్తులో ఉంచుతున్నారు.**

ఆంధ్రప్రదేశ్ దీనిలో మొదటి స్థానంలో ఉన్నా లేకున్నా గంజాయి సాగు, రవాణాలో మాత్రం మొదటి స్థానంలో ఉంది. యువతలో చైతన్యం వస్తే తమకు ఎక్కడ ఇబ్బంది అవుతుంది అన్న భయంతో యువతరాన్ని గంజాయి మత్తులో ఉంచాలని ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రతి ఒక్కరూ వాడేం చేశాడు వీడేం చేశాడు అని చేయకుండా.. మీ రాష్ట్రానికి చేయదలుచుకున్నారో ముందు నిర్ణయించుకోండి. వైసీపీ మరోసారి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌ను రక్షించడం ఎవరి తరం కాదు. ఏమైనా అడిగితే బూతులతో మంత్రులు రెచ్చిపోతున్నారు. మేం కూడా లోకల్ మాస్. ఇక్కడ బడుల్లో చదువుకున్న వాళ్ళమే. మీరు బూతులు తిడితే అంతకన్నా దారుణంగా బదులు ఇవ్వగలం జాగ్రత్త.

**వైసీపీ దుర్మార్గాలను ప్రశ్నిద్దాం.**

నోరు ఎత్తితే కేసు.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నాన్ బెయిలబుల్ అరెస్టులు.. బలంగా మాట్లాడితే బూతులు... నిరసనకు దిగితే దాడులు.. ఇదేమిటని అడిగితే హత్యలు అన్నట్లు వైసీపీ అరాచక పాలన సాగుతోంది. ప్రస్తుత పాలన ఎమర్జెన్సీ కాలం నాటి పాలన కంటే దారుణంగా ఉంది. ఎంతటి నియంతృత్వం ఎక్కడ ఎప్పుడు చూడలేదు. దళితుల మీద సైతం ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టే స్థాయికి వ్యవస్థలను దిగజారుస్తున్నారు. రాజకీయంగా విభేదించే వారి సినిమాలను నియంత్రించేందుకు వ్యవస్థలు పని చేస్తాయి తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో వ్యవస్థలు పనిచేయకుండా చేశారు. తప్పు మనలో ఉంది. కళ్ల ఎదుటే ఇంత జరుగుతున్నా గొంతెత్తకుండా ఉంటే కచ్చితంగా మనకు మనమే ద్రోహం చేసుకున్నట్లు. ప్రతిదానికి భయపడి – కూర్చుంటే పనులు జరగవు. ఎంతో కొంత వ్యక్తిగతంగా నష్టపోయినా, ఈ దుర్మార్గాలను గట్టిగా ప్రశ్నిద్దాం బలంగా పోరాడుదాం.

**ఒక వ్యక్తి పల్లకి మోయడానికి సొంత కులాలను తిడుతున్నారు.**

నేను కులాల ఐక్యత మీద బలంగా మాట్లాడే వ్యక్తిని. మన రాష్ట్రంలో ఆంధ్ర భావన పూర్తిగా పోతే, బలంగా ఉండే కుల భావన కూడా చాలా విచిత్రంగా అనిపిస్తుంది. తమ సొంత కులాన్ని తిడుతూ, వేరే వ్యక్తి ప్రాపకం కోసం పాకులాడుతున్నారు. ఒక్కడి కోసం తమ సొంత కులాలను కూడా తిడుతున్నారు. బీసీలకు అది చేసాం.. ఇది చేసామని చెబుతున్న వైసీపీ నాయకత్వం.. తెలంగాణలో గుర్తింపుకు నోచుకొని 18 బీసీ కులాల పరిస్థితి మీద ఎందుకు మాట్లాడరు. ప్రతిసారి పక్కనే ఉన్న రాష్ట్రం. ముఖ్యమంత్రితో ఇలాంటి విషయాలు ఎందుకు మాట్లాడరు.? మాట వినని దళిత నేతలను వేధిస్తున్నారు. ఎందుకు పనికిరాని నిధులు లేని బీసీ కార్పొరేషన్లు పెట్టి ఊదరగొడుతున్నారు. పోనీ సొంత సామాజిక వర్గమైన వారిని ఐనా వదులుతున్నారంటే అది లేదు. జేసీ దివాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మా పార్టీ నేత మధుసూదన్ రెడ్డి వంటి వారిని కూడా వేధింపులకు గురి చేయడం వీరికి అలవాటయింది. నాయకుడు అంటే అన్ని కులాలను కలుపుకొని వెళ్లేవాడు. కొన్ని కులాలను వర్గ శత్రువులుగా ప్రకటించేవాడు కాదు. ఈయన చేసిన పనులకు సోషల్ మీడియాలో ఆయన కులాన్ని కొందరు తిడుతున్నారు. అయితే రెడ్డి సామాజిక వర్గంలో ఎందరో మహానుభావులు, అద్భుతమైన వ్యక్తులు మనకు కనిపిస్తారు.

**రఘురామకృష్ణం రాజుకి జరిగిన అవమానం క్షత్రియ వర్గానికి జరిగిన అవమానమే**

27 ఏళ్ల మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారి దాష్టీకలు, దారుణాలపై బలంగా పోరాడారు. అప్పట్లో పేరు గురించో, చరిత్ర గురించో ఆలోచించి ఆయన పోరాటం చేయలేదు. అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహ నిర్మాణానికి ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులే ఎందుకు ముందుకు రావాలి..? ఇంతటి గొప్ప స్ఫూర్తి ప్రదాత విగ్రహం ప్రభుత్వమే పెట్టొచ్చు కదా..! జనసేన ప్రభుత్వం వస్తే కచ్చితంగా జాతీయ నాయకుల విగ్రహాలను భావితరాలకు స్ఫూర్తివంతంగా ఉండేలా పెడతాం. అల్లూరి లాంటి విశ్వనరుడు జనసేనకు స్ఫూర్తి ప్రదాత, భీమవరంలో అల్లూరి విగ్రహ ఆవిష్కరణకు స్థానిక నియోజకవర్గ ఎంపీను సైతం రాకుండా వైసీపీ అడ్డుకునే పరిస్థితిలో నేను రావడం సరికాదనే భావనలో రాలేదు. రఘురామకృష్ణంరాజు మాపై గత ఎన్నికల్లో పోటీ చేశారు. మాకు ఆయనకు ఎలాంటి బంధుత్వం లేకపోయినా, ఒక పార్లమెంటు సభ్యుడుకి జరిగిన అవమానాన్ని సాటి మనిషిగా అర్థం చేసుకొన్నాను. ఆయనకి జరిగిన అవమానం క్షత్రియ సమాజానికి జరిగిన అవమానమే.

**అన్న భ్రమ నుంచి బయటకు రండి**

వచ్చే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బలంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. జనసేన పుట్టినప్పటి నుంచి జన క్షేత్రంలోనే తిరుగుతున్నాం. గత ఎన్నికల్లో అన్నను నమ్మారు... అదో భ్రమ అని తేలింది. రోడ్లమీద తిరిగిన వ్యక్తి ఎంతో మంచి చేస్తాడని అనుకున్నారు. రాగానే 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల జీవితాలను రోడ్డున పడేశాడు. సహజ సంపదలను దోచుకునే మార్గాలను ఎంచుకున్నాడు. ఒక్కసారి రాష్ట్రంలోని ప్రజలంతా ఆలోచించాలి. అన్న వస్తే అద్భుతాలు జరుగుతాయని భావించిన వారు సైతం కళ్ళు తెరవాల్సిన సమయం వచ్చింది. కచ్చితంగా మేము ప్రజా పోరాటాలు చేస్తాం. ప్రజలకు అద్భుత పరిపాలన అందించగల పటిష్టమైన ప్రణాళిక జనసేన వద్ద ఉంది" అని పేర్కొన్నారు.

# రామాయపట్నం పోర్టు నిర్మాణంలో వైసీపీ ప్రభుత్వ చిత్తశుద్ధిపై అన్నీ అనుమానాలే

(మొదటిపేజీ తరువాయి)

పోర్టు నిర్మిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఒక వైపు మేమే నిర్మిస్తామని స్పష్టంగా చెబుతుంటే జగన్ ప్రభుత్వం ఎందుకు రామాయపట్నం పోర్టును నాన్ మేజర్ పోర్టుగా నోటిఫై చేసింది? దానిని మేజర్ పోర్టుగా నోటిఫై చేసుంటే విభజన చట్టంలో ఉన్న హామీ మేరకు కేంద్ర ప్రభుత్వమే ప్రతి పైసా ఖర్చు చేసి పోర్టును నిర్మించే బాధ్యత తీసుకునేది కదా?

**– రూ.వెయ్యి కోట్లు ఏమయ్యాయి?**

రామాయపట్నం ఓడ రేవుతో సహా మౌలిక సదుపాయాల కోసం ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ 3 బిలియన్ డాలర్లు అంటే రూ. 24వేల కోట్లు రుణం ఇచ్చేందుకు అంగీకరించిందని ప్రభుత్వం గొప్పగా ప్రకటించుకుంది. పోర్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీ మారిటైమ్ బోర్డును స్థాపించి, నిర్మాణ బాధ్యతలు దానికి అప్పగించారు. పోర్టు నిర్మాణానికి రూ. 2079 కోట్లు అవసరం కాగా, అందులో ప్రభుత్వం పెట్టాల్సిన వాటా రూ. 1450 కోట్లు, ఈ నిధులు ప్రభుత్వం వద్ద లేకపోవడంతో ఆ మొత్తాన్ని లోన్లు ద్వారా సమీకరించే బాధ్యత కూడా ఏపీ మారిటైమ్ బోర్డు తీసుకోవాలని ప్రభుత్వం జీవో ఇచ్చింది. గంగవరం పోర్టులో ప్రభుత్వం వాటా అమ్ముకోవడంతో రూ.650 కోట్లు వచ్చాయి. అలాగే మత్స్యకారులకు తొమ్మిది ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం కోసం రూ.350 కోట్లు సమీకరించారు. మొత్తం ఈ రూ.వెయ్యి కోట్లు నిధులు : ఏమయ్యాయి? ఎటుపోయాయి? ఆ నిధులు ఈ పోర్టు నిర్మాణ పనులకు వెచ్చించి ఉంటే కనీసం లోన్లు కోసం బ్యాంకుల చుట్టు తిరిగే పనైనా

**అవగాహన ఒప్పందాన్ని ఎందుకు ప్రస్తావించలేదు?**

కడప స్టీల్ ప్లాంట్‌కి సంబంధించిన వైఎస్ఆర్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ తో ఉన్న ఎంఓయుని ముఖ్యమంత్రి ఎందుకు గోప్యంగా ఉంచారు. ఈ ప్లాంట్ కి రామాయపట్నం పోర్టులో ప్రత్యేకంగా ఒక బెర్తు కేటాయించేలా ఆ అవగాహన ఒప్పందంలో ఉంది. 2020 లో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఆ అవగాహన ఒప్పందం ప్రకారం రామాయపట్నం పోర్టులో నిర్మించిన నాలుగు బెర్తుల ద్వారా 25 మిలియన్ టన్నుల ఎగుమతి సామర్థ్యం ఉటుంది. ఈ నాలుగింటిలో ఒక బెర్తునే కడప స్టీల్ ప్లాంట్‌కి సంబంధించిన వైఎస్ఆర్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు కేటాయిస్తారు. ఈ అవగాహన ఒప్పందానికి నాలుగేళ్ల కాలపరిమితి ఉంది. 2020లో చేసుకున్న ఈ అవగాహన ఒప్పందం మరో రెండేళ్లలో ముగుస్తున్నా ఇప్పటికీ ఈ రెండు ప్రాజెక్టులు ఇంకా మొదలు కాలేదు.

**వీటికి సమాధానం చెప్పండి**

రెండుసార్లు శంకుస్థాపన చేసిన రామాయపట్నం పోర్టుకు ఇప్పటి వరకు– ప్రాజెక్టుకు అవసరమైన నిధుల లభ్యత ఒప్పంద చర్చే ఒక కొలిక్కి రాలేదు.

ఇందుకు సంబంధించిన ఫైనాన్షియల్ క్లోజర్ లేకుండా ప్రాజెక్టు ఎలా మొదలుపెడతారు? ఎవరిని మభ్యపెట్టేందుకు ఈ హడావిడి చేశారు? గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటా విక్రయించినప్పుడు వచ్చిన రూ.వెయ్యి కోట్లు ఎటుపోయాయి? కడప స్టీల్ ప్లాంట్, ఏపీ మారిటైమ్ బోర్డు మధ్య జరిగిన అవగాహన ఒప్పందం గురించి ముఖ్యమంత్రి ఎందుకు ప్రస్తావించలేదు? విభజన చట్టం హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం మేము నిర్మస్తామని చెబుతున్నా... రామాయపట్నం పోర్టును ఎందుకు నాన్ మేజర్ పోర్టుగా నోటిఫై చేశారు? వర్క్ ఫ్రేమ్ హోమ్ చేసి ఆయన కొత్తగా హోమ్ టూ వర్క్ అని చెప్పారు.

స్థానికులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. మీ ప్రభుత్వం వచ్చాక స్థానిక యువతకు ఏయే పరిశ్రమలో ఎందరికి ఉద్యోగాలిప్పించారో చెప్పగలరా? ఎన్నికలకు ముందు రామాయపట్నం పోర్టుకు శంకుస్థాపన చేశారని చెబుతున్న ఈ ముఖ్యమంత్రి ఇప్పుడు ఎలాంటి ఫైనాన్షియల్ క్లోజర్ లేకుండా శంకుస్థాపన చేయడం వెనుక అంతర్యం ఏమిటి? రామయపట్నం పోర్టు నిర్మాణం వెనక ఇన్ని సందేహాలు ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పి, అనుమానాలు తీర్చాలి.

# నిబంధనలు అందరికీ వర్తించవా..?

## - విజయవాడ 47వ డివిజన్ కార్యాలయం నందు ఫ్లెక్సీలు తొలగింపు
## - ఆర్థరాత్రి వీఎంసీ అధికారుల చేతివాటం
## - మున్సిపల్ కమిషనర్, కలెక్టర్‌లకు ఫిర్యాదు




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ అంటే సేవభావానికి చిరునామా..! దీనిని విజయ వాడ 47వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు వెంపల్లి గౌరీశంకర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాల యం నందు నిత్యం చాలా సేవా కార్యక్రమాలు చేపడుతూ ఉంటారు. ఈ తరుణంలో పార్టీ కార్యాలయం ముందర తాటకు పందిరి వేసి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. అది నచ్చని స్థానిక అధికార పార్టీ నాయకులు చిన్న చూపుతో వీఎంసీ అధికారులతో చేతులు కలిపి ఆర్థరాత్రి ఎవరు లేని సమయంలో చాలువ పందిరి, పార్టీ బ్యానర్‌ను తొలగించారని మున్సిపల్ కమిషనర్, కలెక్టర్‌లకు ఫిర్యాదు చేశారు. అధికార పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన బ్యానర్లను నెలల తరబడి ఉంచిన పట్టించుకోని వీఎంసీ అధికారులు జనసేన పార్టీ బ్యానర్లను మాత్రమే తొలగించటం ఎంతవరకు సమంజసం డివిజన్ అధ్యక్షులు మీడియా ముఖంగా ప్రశ్నించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా..! జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అశయ, సిద్ధంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఏ మాత్రం వెనుక అడుగు వేయామని తెలిపారు.

# కబ్జారాయుల చేతుల్లో చిక్కిపోతున్న చెరువులు

**దారం అనిత**



**మదనపల్లి (జనస్వరం) :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చెరువులను చదును చేసి కబ్జారాయులు ఆక్రమిస్తున్నారని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు. ఆమె మాట్లాడుతూ భూముల ధరలు పెరిగిపోవడంతో నగర పట్టణ సమీపంలోని చెరువులో గుంటలు రహదారుల పక్కన ఉన్న నీటి వనరులు ఆక్రమణకు గురవుతున్నాయన్నారు. ముఖ్యంగా నగర పురపాలక సంఘాల్లోని తటాకాల జాడ కనిపించకుండా పోతుంది. ఇటీవల జరిగిన టిఆర్‌సి సమావేశంలో చెరువుల ఆక్రమణపై చర్చ జరిగింది. వెంటనే ఆక్రమణలు గుర్తించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. వైయస్సార్ జిల్లాలో 593 చెరువులు ఉండగా దీని కింద 56, 282 ఎకరాల ఆయకట్టు ఉంది అన్నమయ్య జిల్లాలో 3328 చెరువుల కింద 1,27,398 ఎకరాల ఆయకట్టు ఉంది. డిఆర్సిలో తీసుకున్న నిర్ణయం మేరకు జల వనరుల శాఖ అధికారులు తొలి విడతలు 124 చెరువులు అక్రమనకు గురైనట్లు గుర్తించారు. ఇలా గుర్తించిన చెరువులను పరిశీలించి చెరువు చుట్టూ ఉపాధి హామీ పథకం నిధులతో ట్రెంజ్లు తగ్గాలని నిర్ణయించినప్పటికీ ఇంతవరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. తొలి విడతలో యుద్ధ ప్రాతిపదికన అక్రమన చెరువులను గుర్తించాం. వాటి వివరాలను డ్రామా కు పంపించామన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో వాటి చుట్టూ ట్రేంచులు వేస్తాం అనే నీటిపారు దల శాఖ ఎస్సీ చెప్పిన ఈ విషయం డ్రామా పిడి వరకు ఆక్రమణకు గురైన చెరువుల జాబితా అంద లేదన్నారు. జిల్లాల వారీగా ఆక్రమణకు గురైన చెరు వులు పీలేరు మండలం తలపుల పంచాయతీ కొం డూరు వాండ్ల పల్లిలో కొత్త కుంటలో 300 ఎకరాల వరకు వరి సాగు చేస్తున్నారు. ఇప్పటికే ఎకరాకు పైగా కబ్జాకు గురైంది. గాలివీడులోని పెద్ద చెరువు మొత్తం 87 ఎకరాల్లో ఉంటే పది ఎకరాలకు పైగా ఆక్రమణకు గురైంది. ఈ విధంగా ప్రతి జిల్లాలో నూ రైతులకు ప్రజలకు సాగునీరు తాగునీరుకి జీవ నాధారణమైన చెరువులు ఈ విధంగా అక్రమన లకు గురవుతున్న ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడం బాధాకరం. ఇప్పటికైనా వర్షా కాలంలో చెరువులకు నీరు చేరే సమయం కాబట్టి అక్రమలకు గురైన చెరువులకు సంబంధించిన స్థలాలను తొలగించి చెరువులకు కలపాలని జన సేన తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# గజపతినగరంలో పల్లె పల్లెకు జనసేన

**గజపతినగరం (జనస్వరం) :** జనసేన పార్టీ సీనియర్ నాయకులు మర్రాపు సురేష్ గజపతినగరం నియోజకవర్గంలో చేబడుతున్న పల్లెపల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా 20వ రోజు ఎం. కొత్తవలస గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గజపతినగరం నియోజకవర్గంలో పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా మా జనసైనికులు, నాయకులతో ప్రతీ ఇంటిఇంటికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలతోను, జనసేన పార్టీ చేబడుతున్న కార్యక్రమాల వివరాలతో కూడియున్న కరపత్రాలను ప్రజలకు వివరిస్తూ పంచి పెట్టామన్నారు. ప్రజలంతా ఎన్నో సమస్యలను అడగకముందే చెప్పి వాపోతున్నారని, అర్హులమైనా పెన్షన్లు గాని, ఇల్లులు, డ్వాక్రా రుణ సదుపాయాలు కల్పించట్లేదని, అదే రైతుల గోడు ఐతే వర్ణణాతీతమని పంటలకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వట్లేదని, విత్తనాలకైతే డబ్బులు ముందు కడితేగాని తేవడం లేదన్నారు. రైతుభరోసా కేంద్రాలు ఎందుకు పెట్టారో, ఎప్పుడూ మూసివేసే ఉంటాయని ప్రజలంతా ఇటువంటి ఎన్నో సమస్యలతో కొట్టిమిట్టాడుతున్నారన్నారు. రైతులకు భాదించిన ఏ ప్రభుత్వం బట్టకట్టలేదని, జనసేన ప్రజల పక్షాన నిలబడి జిల్లా కలెక్టర్‌కు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చి ప్రజలకు న్యాయం జరిగే వరకు మావంతు కృషిచేసి పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అదాడ మోహనరావు, మిడతాన రవికుమార్, రామకృష్ణ (బాలు)రమేష్ రాజు, త్రినాథ్, పండు, హరీష్ నాని, శ్రీనుకడమల, ఆదినారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు ఆహార పొట్లాల పంపిణీ



**రాజోలు (జనస్వరం) :** సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి లంక గ్రామంలో వరద బాధితులకు 600 బిర్యానీ పాకెట్లను జనసేన పార్టీ తరపున మండెల బాబి నాయుడు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ లంక గ్రామాలలో ప్రజలు వరదలకు నానా వస్తాలు పడుతుంటే ప్రభుత్వం మాత్రం ఏమాత్రం సరైన కనీస సౌకర్యాలు అందించట్లేదని వాపోయారు. జనసేన పార్టీ తరుపున వరద బాధితులకు బిర్యానీ ఆహార పొట్లాలను అందించామన్నారు. దీని నిమిత్తం సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేయజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్, ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి, జనసేన వీర మహిళ సుజాత, సఖినేటిపల్లి లంక సర్పంచ్ రేపురి ఏసు, ముచ్చర్ల వెంకటేష్, గుని శెట్టి రాంజీ, నామన నాగభూషణం, పొలిశెట్టి గణేష్, సుందర బ్రహ్మయ్య, కటికిరెడ్డి మహేష్, టేకిశెట్టి పాలెం సర్పంచ్ విసా తాతయ్య నాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు రావూరి తేజ, ముత్యాల గణేష్, అడ్డ గల్ల బంగారు రాజు, పల్లి పాలెం గ్రామ శాఖ అధ్యక్షులు దుర్గాప్రసాద్, బల్ల శ్రీనివాస్, యెరుబండి చిన్ని, అడబాల బన్నురామ్, కత్తిమండ ఆరేటి సురేష్ మరియు వారి మిత్రులు, లంక గ్రామస్తులు జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో పర్యటించిన జనసేన నాయకులు మత్స పుండరీకం

**వీరఘట్టం, (జనస్వరం) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో గిరిసేన – జనసేన కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, సవర గోపాలపురం, అచ్చిపువలస గిరిజన గ్రామంలో క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న యువతతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి తీసుకొనివెళ్లాలని గిరిజన యువతకు దిశా నిర్దేశం చేస్తూ పద్దెనిమిది ఏళ్ళు నిండిన యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. జనసేన పార్టీలో యువతకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుంది జనసేన పార్టీ విధివిధానాలు, మ్యానిఫెస్టోని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంతో పాటు, వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం వాలంటీర్ మత్స పుండరీకం పిలుపునిచ్చారు. అలాగే జగనన్న కాలనీ ఇల్లు పట్టాలపై స్థానికంగా ఉన్న సమస్యలు, ఎదురవుతున్న ఇబ్బందులు యువతకు ఉపాధి అవకాశాలు లేక పడుతున్న కష్టాలు, తదితర వాటి గురించి గ్రామ యువత పుండరీకంకి తెలిపారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత వైసిపి ప్రభుత్వం పసులనలో నిర్వీర్యం అయిపోతోందని, ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు, పరిశ్రమల స్థాపన లేకపోవడంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కనుమరుగైనయని అని ఆవేదన మత్స పుండరీకం వ్యక్తం చేశారు. యువతకు ఉజ్వలమైన భవిష్యత్తు కల్పించాలంటే అది ఎంతో చిత్తశుద్ధి కలిగిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యం అవుతుందని, అలాంటి పవన్ కళ్యాణ్ కి రాష్ట్రంలోని యువత బాసటగా నిలవాలని సూచించారు. అలాగే జనసేన కార్యకర్తలు స్థానిక సమస్యలపై స్పందిస్తూ, వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మనకు అన్ని విధాలుగా పవన్ కళ్యాణ్ అండగా ఉండటంతో పాటు, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మార్గంలో పయనించి ప్రజా ప్రభుత్వం తీసుకురావాలని, అలాగే పన్నుల బాదుడుతో ప్రజలను అష్టకష్టాలు పెడుతున్న వైసీపీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో వైసీపీని, సీఎం జగన్ ఓడించి గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రజలు జనసేన పార్టీ గాజుగ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మత్స పుండరీకం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యులు కర్నేన సాయి పవన్, బి.పి.నాయుడు, కంటు మురళి, వాన మహేష్, కోడి వెంకటరావు నాయుడు, వావిలపల్లి నాగభూషణ, అన్ను రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బ్రిడ్జి నిర్మాణం తక్షణమే మొదలు పెట్టాలి

**గర్భన సత్తిబాబు**



**పాలకొండ (జనస్వరం) :** పాలకొండ నియోజకవర్గం పొట్లి, నవగాం మధ్య ఉన్న వంతెన శిథిల స్థితిలో ఉన్న స్థానిక నాయకులు పట్టించుకోలేదంటూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భన సత్తిబాబు దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే ఆయన స్పందించి చుట్టుపక్క గ్రామ జనసైనికులతో వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిధిలావస్థలో ఉన్న బ్రిడ్జి పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఇటు నుండి వెళ్లే ప్రయాణికులకు నష్టం జరిగే పరిస్థితి ఉందన్నారు. వెంటనే నిర్మాణ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేయని యెడల జనసేన పార్టీ తరపున ఉద్యమం చేపడతామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్ళు నిర్మాణ దశలోనే కూలిపోతున్న గృహాలు



**విజయనగరం (జనస్వరం) :** జనసేన పార్టీ గజపతినగరం నియోజకవర్గం నాయకులు మర్రాపు సురేష్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా కలెక్టర్ సూర్య కుమారికి "జగనన్న ఇల్లు" గురించి వివరించారు. ముచ్చర్ల గ్రామం నిర్మాణంలో నాణ్యత లోపం కారణంగా నిర్మాణ దశలోనే కూలిపోతున్న గృహాలు ఉన్నాయని జనసేన నాయకులు అన్నారు. నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు, లబ్ధిదారులు అధికార పార్టీ నాయకులకు భయపడి ముందుకు రావడం లేదన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కి జనసేన నాయకులు వినత పత్రం అందజేశారు. ఈ విషయంపై జనసేన పార్టీ తగు న్యాయం చేయాలని లబ్ధిదారులకు కట్టిన ఇల్లు కూలగొట్టి నాణ్యమైన ఇల్లుని పునర్నిర్మించాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఆదాడ మోహన్ రావు, టి.రామకృష్ణ (బాలు) మిడతాన రవి కుమార్, మురళి మోహన్, సాయి, రాజు, సురేష్ పాల్గొన్నారు.

# అన్నం పెట్టే రైతన్నే రాజు కావాలి

**రాజాం జనసేన నాయకులు**

**రాజాం (జనస్వరం) :** టీమ్ పిడికిలి సహకారంతో రాజాం నియోజకవర్గం నాయకులు యు.పి.రాజు నాయకత్వంలో శ్యాం పురం గ్రామంలో జనసేన రైతు భరోసా యాత్ర వాల్ పోస్టర్స్ ని రాజాం మండల నాయకుడు నమ్మి దుర్గారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సేవాదృక్పధంతో రాష్ట్రవ్యాప్తంగా 3వేల మంది ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున 30కోట్లు ఆర్థిక సహాయం అందిస్తూ ఆ బాధిత కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్నారన్నారు. అన్నం పెట్టే రైతన్నే రాజు కావాలనదే పవన్ కళ్యాణ్ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎకల రాము, డోప్ప రాం బాబు, డోప్ప మహేష్, శ్రీను, ఆది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వరద బాధితులకు సహాయం అందించండి

### దార్ల కుమారి లక్ష్మీ



**రాజోలు (జనస్వరం) :** గోదావరి వరద పొంచి ఉండడంతో ముందస్తుగా ఏటి గట్టు ప్రజలను అప్రమత్తం చేస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటురీ జన సేన తరఫున అండగా ఉంటామని వారికి జనసేన ఎంపీటీసీ దార్ల కుమారి లక్ష్మీ చినబాబు భరోసా ఇస్తున్నారు. అంతేకాకుండా అక్కడ లోతట్టు ప్రాంతాల ప్రజల ఇళ్లలోకి నీళ్లు చేరడంతో వెంటనే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవా లని కేవలం ఆర్థిక సహాయం ప్రకటించి చేతులు దులుపుకోకుండా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆహారం వైద్యం అందించాలని కోరా రు. 15 రోజుల వరకు వారు వేటకు వెళ్లలేని పరిస్థితులు రీత్యా మత్స్యకారు లను ప్రభుత్వం అన్ని విధాల వారికి సహకరించి ఆదుకోవాలని జనసేన తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## వడిశలేరులో ఇంటింటికి జనసేన



**వడిశలేరు, (జనస్వరం) :** వడిశలేరు గ్రామంలో జనసేన నాయకులు బద్ది వరప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికి జనసేన పార్టీ సిద్దాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బద్ది వరప్రసాద్ మాట్లాడుతూ జనసేనపార్టీ బలోపేతం కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న "కౌలు రైతు భరోసా యాత్ర" గురించి, జనసేన మ్యానిఫెస్టో ముద్రించి ఇంటింటికి తిరిగి ప్రజలలో అవగాహన తెలియజేస్తున్నామన్నారు. నేడు వైసీపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాల కారణంగా అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు భరోసా నిపేందుకు రూ.30 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించిందన్నారు. ప్రతి జిల్లాలో తిరుగుతూ ఆ కుటుంబాల యోగ క్షేమాలు తెలుసుకుంటూ, ధైర్యం నింపుతూ ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తూ 3000 వేల మంది కౌలురైతుల కుటుంబాలకు అండగా పవన్ కళ్యాణ్ నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికులతో ఆత్మీయ సమావేశం



**పాలకొండ (జనస్వరం) :** పాలకొండ నియోజకవర్గంలో బుక్కూరు, కురుంపేట గ్రామాల జన సైనికులతో జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భాన సత్తిబాబు జనసైనికులతో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అలాగే గ్రామాల్లో వ్యవహరించాల్సిన తీరును ఆయన వివరించారు. మరియు గ్రామాల్లో పార్టీ మేనిఫెస్టో, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. అందుకు త్వరలోనే మండలాల వారిగా గ్రామ పర్యటనకు శ్రీకారం చుడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ, వీరఘట్టం మండల జనసేన నాయకులు గొర్ల మన్మధరావు, సతివాడ వెంకటరమణ, వండాన సాయి కిరణ్, గర్భాపు నరేంద్ర, జనసైనుకులు అచ్యుతరావు, భాను ప్రసాద్, గోబిల విశ్వేశ్వరరావు, గుణశేఖర్, ధనంజయ్, కృష్ణ, గణేష్, రాముాజి రావు, జనసైనికులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోర్ రిపేర్ చేయించిన జనసైనికులు



**నల్గొండ (జనస్వరం) :** కొత్త దొనబండ తండా, కాల్వపల్లి తండా రెండు తండాల ప్రజలు ఉపయోగించే తాగునీటి బోరింగు 20 రోజుల క్రితం రిపేర్ వచ్చింది. దీంతో ప్రజలకు నీటి సమస్య ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న జనసేనపార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా యూత్ వింగ్ సభ్యులు మాలోతు లచ్చిరాం నాయక్, జనసైనికులు బానోతు వినయ్ నాయక్, బాణోతు విజయ్ నాయక్, బానోతు బాలరాజు నాయక్ బోరింగ్ రిపేర్ చేయించడం జరిగింది. స్థానిక ప్రజలు జనసైనికులు చేసిన పనిని అభినందిస్తున్నారు.

# మెగాఫ్యామిలీ జోలికొస్తే తాటతీస్తాం

**- సీపీఐ నారాయణ, చిరంజీవిపై అనుచిత వ్యాఖ్యలపై స్పందించిన జిల్లా చిరంజీవి యువత, జనసేన నాయకులు**

**- సీపీఐ నారాయణ మాటలను వెనక్కి తీసుకోవాలని జిల్లా చిరంజీవి యువత, జనసేన నాయకులు డిమాండ్**



**విజయనగరం, (జనస్వరం) :** ప్రముఖ సినీనటులు, మాజీ రాజ్యసభ సభ్యులు మెగాస్టార్ చిరంజీవిపై సీపీఐ నారాయణ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మంగళవారం మీడియా సమావేశం నిర్వహించి నారాయణ వాఖ్యలపై ఖండించారు. జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ జంక్షన్ వద్ద అంబేద్కర్ సామాజిక భవనంలో మీడియా సమావేశంలో ముందుగా జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ మా ఆరాధ్యాదైవం, మా అభిమానుల సేవలకు మార్గదర్శి, మథర్ థెరిస్సా తరువాత సేవలకు ప్రతిరూపమైన చిరంజీవిపై నారాయణ చేసిన వ్యాఖ్యలకు జిల్లా చిరంజీవి యువత తరుపున ఖండిస్తున్నామని, రాష్ట్రాంలో మేము బతికే ఉన్నాం అని పబ్లిసిటీ లేని కుక్కలన్నీ చిరంజీవి, పవన్ కళ్యాణ్ పేర్లు ప్రస్తావించుకొని పబ్లిసిటీ తెచ్చుకుంటాయాని, అలాంటికోవకు చెందిన కుక్కే ఈ నారాయణ అని మండిపడ్డారు. సినీ ఇండస్ట్రీకి పెద్దదిక్కుగా సినీ కార్మికులను, అభిమానులను, కళాకారులను, తను మాధ్యమాలాద్వారా చలించి ఎంతో లెక్కలేని మందికి ఆర్థికంగా ఆదుకునే ఆపద్భాంధువుడని, ప్రపంచానికే ఆదర్శమైన, ఇటువంటి మహనీయున్ని అనటానికి మాటలేలా వచ్చాయిని నిలాదీశారు. చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే నారాయణపై అఖిలభారత చిరంజీవి యువత, రాష్ట్ర చిరంజీవి యువత ఆదేశాల మేరకు దీనిపై మరింత ఉద్యమిస్తామని హెచ్చరించారు. విజయనగరం జిల్లా చిరంజీవి యువత కార్యదర్శి డాక్టర్ ఎస్. మురళీమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రక్తదానం, నేత్రధానంతో పాటు కరోనా విలయ తాండవం చేస్తున్న సమయంలో ఆక్సీజన్ సిలండర్లు ప్రజలకు అందించి ప్రాణదాతగా నిలిచి, మాకు అభిమానులకు స్ఫూర్తి ప్రధాతగా ఉన్న మా దైవం చిరంజీవిని నారాయణ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, మా మెగాఫ్యామిలీ హీరోల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాటమే మా ధ్యేయమని, నారాయణ, చిరంజీవి అభిమానులకు క్షమాపణ చెప్పాలని, చిరంజీవిపై చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇకపై మా మెగా ఫ్యామిలీ జోలికొస్తే మెగా అభిమానులు, జనసైని కులు ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా చిరంజీవి యువత నాయ కులు, జనసేన యువనాయకులు అంజనీపుత్ర చిరంజీవి ప్రజా సేవాసంఘం అధ్యక్షులు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, ఉపాధ్యక్షులు చెల్లూరి ముత్యాల నాయుడు, సభ్యులు రొయ్యిరాజు, సీర కుమార్, గూడ రాజేష్, జడ్డు జనా, గాడి బంగార్రాజు, చుక్క రవి, గౌరి నాయుడు, దువ్వి రాము, ఎర్ని బాబు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో తెలుగు మీడియం

# విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 64వ రోజున మూలాపేట రాజాగారివీధి, అంకమ్మ గుడి వీధి ప్రాంతాల్లోజరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని పలుకరించి సమస్యల అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఒక ప్రణాళిక అంటూ లేకుండా నెల్లూరు నగరంలో పలు మునిసిపల్ పాఠశాలల్ని ఇంగ్లీష్ మీడియంగా మార్చేయడంతో విద్యార్థుల్లో ఆందోళన నెలకొందన్నారు. ఆరవ తరగతి లోపు పిల్లలకు అయితే ఫర్వాలేదు కాని ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతుల పిల్లలు ఇంగ్లీష్ మీడియంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తొమ్మిదవ తరగతి వరకు తెలుగు మీడియం చదివి ఇప్పుడు ఈ ఏడాది పదో తరగతిని ఇంగ్లీష్ మీడియంలో చదివి పరీక్షలు వాయమంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రతిభ కల్గిన విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీ పడగలరా, ప్రభుత్వ పాఠశాలలకు ఉత్తీర్ణత తీసుకురాగలరా అని మండిపడ్డారు. పొదలకూరులో తొమ్మిదవ తరగతి వరకు తెలుగు మీడియంలో చదివిన ఓ బాలిక కుటుంబం నెల్లూరు నగరానికి వచ్చేయడంతో పదవ తరగతి చేరడానికి ఏ పాఠశాలలో కూడా ప్రవేశం ఇవ్వని పరిస్థితి తనకు కనిపించిందని, ఇక్కడి మునిసిపల్ పాఠశాలలు ఇంగ్లీష్ మీడియంగా మారిపోవడం ఓ కారణమైతే, పదవ తరగతి ఉత్తీర్ణత శాతం తగ్గితే తమ పరిస్థితి ఏమిటోనన్న ఉపాధ్యాయుల ఆందోళన మరో కారణం అని అన్నారు. పవనన్న ప్రజాబాటలో ఇలాంటి సంఘటనలు అనేకం తనకు కనిపిస్తున్నాయని వైసీపీ ప్రభుత్వం వ్యవస్థల్ని ఎలా నాశనం చేసేసిందో చెప్పడానికి ఇవన్నీ తార్కాణాలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి

**అనంతపురం (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను రాజకీయంగా ఎదుర్కోలేక వైసిపి నేతలు ఆరోపణలు చేయడం హేయమైన చర్య. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై గళం విప్పుతున్న జనసేన పార్టీని జోకర్ పార్టీ అని విమర్శించిన మంత్రి దాశెట్టి రాజా, ప్రభుత్వ విప్ ఉదయభాను నోరు అదుపులో పెట్టుకోవాలని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ జనసేన శ్రేణులు రాష్ట్ర శ్రేయస్సు కోసం పాటు పడ్డుతుంటే. రాజకీయ లబ్దికోసం పాకులాడుతున్న వైసీపీ నేతలు జనసేనను విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న మీకు ధైర్యం ఉంటే కేంద్ర ప్రభుత్వం మెడలో ఉంచుతామని చెప్పిన ప్రత్యేక హెూదా తీసుకురావాలని అలాకాకుండా ప్రజా బలం కూడ గట్టుకుంటున్న పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే మీకు తగిన గుణపాఠం చెబుతామని జయరామిరెడ్డి హెచ్చరించారు.

## వైసీపీ నాయకునికి అండగా జనసేన నాయకులు



**చంద్రగిరి (జనస్వరం) :** చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ ఆదేశానుసారం, తిరుపతి-చిత్తూర్ నేషనల్ హైవే లోని రోడ్డు విస్తరణలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలోని చంద్రగిరి మండలం, పనపాకం పంచాయతీలోని ఇరిగిసెట్టి వారిపల్లిలో స్థానిక వైసీపీ నాయకులు హేమాద్రి మరియు 20 మంది స్థానికులకు ఎన్‌హెచ్ఏఐ వారి వల్ల జగురుగుతున్న అన్యాయాలను మరియు వారికి నష్ట పరిహారం అందకుండా దౌర్జన్యంగా రోడ్డు పనులు ప్రారంభిస్తున్న తీరుని జనసేన జిల్లా నాయకులు దేవర మనోహర్ గారికి వివరించారు. ప్రజల కష్టాలను వారి బాధను విన్న జనసేన నాయకులు దేవర మనోహర వెంటనే స్పందించి స్థానిక ప్రజలను కలిసి వివరాలు సేకరించారు. దాదాపు 20 మంది బాధితులు ఉంటే కేవలం ముగ్గురికి మాత్రమే బలవంతంగా నష్టపరిహారం ఇచ్చి, వారికి పునరావాసం కల్పించలేదు. మిగిలిన 17 మంది స్థానికులకు మరియు రైతులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా వారి ఇళ్లను అక్రమంగా కూల్చుతున్నారు. స్థానికులు అందరూ హైకోర్ట్ ను ఆశ్రయించి కేసులు పెట్టారు, ఆ కేసులు కూడా పెండింగ్ లో ఉన్నా వాటిని అధికారులు పట్టించుకోకుండా పనులు చేస్తున్నారు. బాధితుల పక్షాన నిలబడిన జనసేన నాయకులు దేవర మనోహర, రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి స్థానిక ప్రజలతో కలిసి నేషనల్ హైవేలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నిరసన కార్యక్రమంలో దేవర మనోహర గారు మీడియాతో మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వ అధికారులు రీ'సర్వే చేసి బాధితులకు కేంద్ర ప్రభుత్వం 2014లోని భూసేకరణ చట్టాన్ని ఆధారంగా చేసుకొని ప్రస్తుత మార్కెట్‌కి 4 రెట్లు నష్ట పరిహారాన్ని ఇచ్చి వారికి పునరావాసం కల్పించాలి అని డిమాండ్ చేశారు. వారికి నష్టపరిహారం ఇచ్చిన తరువాతే పనులు ప్రారంభించాలని, 24 గంటల లోపు ప్రభుత్వ అధికారులు స్పందించాలని లేని పక్షంలో రేపు తిరుపతి కలెక్టర్‌ని భాదితులతో కలిసి సమస్య వివరించి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని డిమాండ్ చేశారు. రామచంద్రాపురం మండల అధ్యక్షులు సంజీవి హరి, ఉపాధ్యక్షులు ఆశ, కిరణ్, జనసేన నాయ కులు వాకా మురళి, రాజేష్, తరుణ్, ముత్యాలు జనసైనికులు, వీరమహిలలు పాల్గొన్నారు.

# కలెక్టర్ దృష్టికి రైతుల సమస్యలు



చంద్రగిరి (జనస్వరం) : చంద్రగిరి నియోజకవర్గం లో ఎన్‌హెచ్ 140 వల్ల నష్టపోతున్న పనపాకం స్థానికులకు, రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించి వారికి పునరావాసం కల్పించాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌కి, రైతులతో కలిసి వెళ్ళి వారు పడుతున్న ఇబ్బందులను తెలిపి, వినతిపత్రం సమర్పించారు జనసేన నాయకులు. వారు మాట్లాడుతూ స్థానిక ఎన్‌హెచ్ -140, నాయుడు పేట నుంచి చిత్తూర్ వైపు వెళ్తున్న ప్రధాన రహదారిలో పనపాకం పంచాయతీలోని ఇరివిశెట్టిపల్లె వాస్తవ్యులు దాదాపు 20 మందికి పైగా ఇల్లు కట్టుకోవ దానికి తీసుకున్న ప్లాట్స్ మరియు వివిధ రకాల ఆహారోత్పత్తులు పండించుకుంటున్న భూములు కోల్పోతున్నారని, వీరిలో కేవలం ముగ్గురికి మాత్రమే బలవంతగా అదికూడా నామమాత్ర మైన నష్ట పరిహారం చెల్లించారు మిగిలిన 17 మంది రైతులకి ఎటువంటి నష్ట పరిహారం చెల్లించలే దంటూ వాపోయారు. ఎన్‌హెచ్ఎఐ దౌర్జన్యంగా పనులు ప్రారంభించటంతో, ఇది ఎంతవరకు న్యాయం అని రైతులు ప్రశ్నించగా అధికారులు తిరగపడడంతో స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు కూడా చర్యలు తీసుకోకపోవడంతో వారు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు దేవర మనోహర, ఆకేపాటి సుభాషిణి కలిసి వారి బాధలను, పడుతున్న ఇబ్బందులను తెలిపారు. జనసేన ప్రజల పక్షాన నిలబడి బాధితులకి న్యాయం జరిగే విధంగా కింద కనపర్చిన డిమాండ్లు పరిశీలించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దేవర మనోహర, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, సంజీవి హరి, వాకా మురళి తదితరులు పాల్గొని రైతులకు అండగా నిలిచారు.

1. ఎన్‌హెచ్ఎఐ వారు కేంద్ర భూసేకరణ చట్టం ప్రకారం The Right to Fair Compensation and Transparency in Land Acquisation, Rehabilitation and Resettlement Act, 2003 ప్రకారం నష్ట పరిహారాన్ని లెక్కించి నష్ట పరిహారం చెల్లించాలి.
2. ప్రభుత్వ అధికారులు నష్ట పోతున్న స్థానికుల ఇల్లు భూములను రీ-సర్వే చేసి ఎటువంటి పక్షపాతం లేకుండా ప్రస్తుత మార్కెట్ ఆధారంగా నష్ట పరిహారం చెల్లించాలి.
3. ఇండ్లు కోల్పోతున్న బాధితులకు బిల్డింగ్ విలువ మరియు భూమి విలువ ప్రస్తుత మార్కెట్ ప్రకారం అంచనా వేసి రీ-సర్వే చేసి న్యాయపరంగా చట్టం ప్రకారం నష్ట పరిహారం అందించాలి.
4. వ్యవసాయ సాగు భూములకు ఆ భూముల ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా రీ-సర్వే చేసి మరియు ఆ భూములలో ఉన్న చెట్లు, పంటలు మరియు ఏ ఇతర అన్నింటిని కలిపి నష్ట పరిహారం చెల్లించాలి.
5. వీరందరికి తక్షణమే వాళ్ళు ఇంతకు మునుపులాగా జీవించే విధంగా రోడ్డుకి దగ్గర ఉన్న ప్రదేశాలలో అనువైన భూములలో వారికి పునరావాసం కల్పించాలి.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, రైతులు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జగన్ రెడ్డి : అనిత దారం



మదనపల్లి (జనస్వరం) : చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అనిత దారం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మొదట మద్యనిషేధం, తరువాత మద్యనియంత్రణ అని బీరాలు పలుకుతున్నారు. ఇప్పుడు కల్తీ మద్యం అమ్ముతూ.. అది కూడా ప్రభుత్వ మద్యం దుకాణంలో ఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి జనాలకు తెలియని ఏవేవో బ్రాండ్స్ అమ్ముతున్నారు. వాటిలో ప్రమాదకర రసాయ నాలు ఉన్నాయని అందరూ చెప్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్య వైఖరితో ఉంది. ఫలితంగా నిన్న రేపల్లెలో ఇద్దరు రక్తపు వాంతులు చేసుకొని మరణించారు. ఇది అనారోగ్యం వల్ల అని ప్రభుత్వం తరుపున అంటున్నారు, మద్యం వల్ల అని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఘోరం జరిగిపోయింది, ప్రభుత్వం మాత్రం మద్యాన్ని నిషేదిస్తామని ఇప్పుడు మద్యం మీద ఆదాయం కోసం చూడడం పౌర సమాజం ఖండించాల్సిన విషయం అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, అలాగే ఇద్దరు విషమ పరిస్థితిలో ఉన్నారు .వారికి మంచి వైద్యం అందించాలని, మద్యాన్ని అందులోనూ కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వాన్ని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నానన్నారు.

## ప్రయాణీకులు ఇంకెన్ని రోజులు ఈ కష్టాలు

### లావేరు జనసేన నాయకులు



ఎచ్చెర్ల (జనస్వరం) : లావేరు, ఎచ్చెర్ల, పొందూరు మండలాలకు ఎంతో కీలకమైన చిలకపాలేం - పెద్దకొత్తపల్లి రోడ్డుపై ప్రయాణ కష్టాలు ఇంకా ఎన్నాళ్ళు భరించాలని జనసేనపార్టీకి చెందిన లావేరు మండల నాయకులు పెద్దకొత్తపల్లి పంచాయతీకి చెందిన కాకర్ల బాబాజీ, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిత్య నరకం, ఒళ్ళు హూనం అన్న అందంగా తమ పరిస్థితి ఉందని ఈ రోజు తెలియజేసారు. మూడు మండలాలకు చెందిన సుమారు 12 గ్రామాల ప్రజలు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తుండగా రోడ్డు పొడవునా గోతులతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడే సమయంలో గోతుల్లో నీరు నిలిచి వాహనదారులు, ప్రయాణికులు పడే కష్టాలు చాలా దారుణంగా ఉన్నాయని తెలియజేశారు. అలాగే విద్యార్థులకు రవాణా సౌకర్యాలు రోడ్లు గుంతలు మయంగా ఉండడం వల్ల బస్సులు కూడా రావటం లేదని తెలియజేశారు. ఇప్పుడైనా కళ్ళు తెరిచి ఈ రోడ్లు వేయాలని జనసేన నాయకులు కోరారు.

## వరద బాధితులకు భోజన ప్యాకెట్స్ అందజేత

గన్నవరం (జనస్వరం) : మండలంలో యర్రంశెట్టివారిపాలెం జనసేనపార్టీ తరపున సర్పంచ్, జనసైనికుల సహకారంతో వరద ప్రభావిత ప్రాంతాలలో ఒకటైన కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం లోని నాగుల్లంక గ్రామంలో పర్యటించి భోజనం ప్యాకెట్స్ పంపిణీ చేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ లంక గ్రామాలలో ప్రజలు వరదలకు నానా అవస్థలు పడుతుంటే ప్రభుత్వం మాత్రం ఏమాత్రం సరైన కనీస సౌకర్యాలు అందించట్లేదని వాపోయారు. జనసేన పార్టీ తరుపున వరద బాధితులకు ఆహార పొట్లాలను అందించామని అన్నారు. దీని నిమిత్తం సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేయజేశారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి



మాడుగుల (జనస్వరం) : చీడికాడ మండలం, అర్జునగిరి గ్రామంలో జనసేన నాయకులు రాయపరెడ్డి కృష్ణ పర్యటించి అక్కడ సమస్యలు ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని ఆయన దృష్టికి స్థానిక జనసేన నాయకులు తీసుకొచ్చారు. గ్రౌండ్ లెవెల్‌లో ఉన్న వాటర్ తాగడం వల్లనే అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ తరపున గ్రామంలో ఉన్న ఐదు మంచినీటి బోర్ల వాటర్ శాంపిల్స్ ల్యాబ్‌కి టెస్టుకు పంపగా, ఆ గ్రామంలో ఉన్న వాటర్‌లో పీహెచ్ కాల్షియం ఇతర కలిసి ఉన్నాయని ఆ వాటర్ తాగడానికి పనికిరాదని ల్యాబ్ రిపోర్ట్‌లో ఇచ్చారని రాయపరెడ్డి కృష్ణ అన్నారు. గతంలో గ్రామ ప్రజలు ప్రస్తుత నియోజకవర్గ ఎమ్మెల్యే, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దగ్గరికి వెళ్లి విన్నవించుకోగా మీ సమస్యను మీరే పరిష్కరించుకోవాలని ఆయన చెప్పడం బాధాకరమని గ్రామ ప్రజలు తమ గోడుని విన్నవించారన్నారు. గ్రామ సచివాలయంలో ఉన్న అక్కడ ప్రస్తుత ఎంఎల్‌హెచ్‌పీ స్వామి వివరించగా వారం పది రోజుల్లోగా పై అధికారులతో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కారం అందిస్తామని చెప్పడం జరిగింది. మెడికల్ క్యాంపు కూడా ప్రభుత్వం వారితో మాట్లాడి ఏర్పాటు చేయమని అడగడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేయని పక్షాన జనసేన పార్టీ తరపున మెడికల్ క్యాంపు కూడా పెడతామని ఆ గ్రామ ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన సాయి, పెంటకోట కిరణ్, సూరిబాబు రామ్ లక్ష్మణ్ మూర్తి, హేమంత్ మరియు ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో జనసేన రచ్చబండ



కృష్ణా (జనస్వరం) : ఉమ్మడి కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని జూపూడి, మూలపాడు, కేతనకొండ, కోటికలపూడి గ్రామాలలో ఇబ్రహీంప ట్నం జనసేన పార్టీ అధ్యక్షులు పోలిశెట్టి తేజ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్ర మం నిర్వహించారు. పార్టీ సిద్ధాంతాలను, విధి విధానాలను, పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశాలను మండలంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఇంటింటికి తీసుకె ళ్లాలని పార్టీ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో కార్యకర్తలతో జనసేన రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రజలను వారియొక్క గ్రామ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ప్రతి ప్రధాన సమస్యలపై జనసేనపార్టీ తరుపున ప్రశ్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం ఇంచార్జ్ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ మోహన రావు (గాంధీ) మాట్లాడుతూ జనసేన పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ అని ప్రతి సామాన్యుడుకి మేలు జరగాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శి లక్ష్మి కుమారి, కొమ్మూరి హనుమంతరావు, వెంకటస్వామి, అశోక్, హరికిషోర్, నరేంద్ర, దుర్గారావు, కట్టాశ్రీను, పురం సురేష్ మరియు జనసేనపార్టీ ఇబ్రహీంపట్నం మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటూరు జనసేనపార్టీలో నూతన చేరికలు

గుంటూరు (జనస్వరం) : గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో గుంటూరు కార్పోరేషన్ 12వ వార్డ్ లాలాపేట్ నుంచి యువత పార్టీలో చేరారు. వీరిని పార్టీ జెండా మెడలో వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో వీరు వైసిపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన వారు. వీరికి జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాల కోసం, పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం కృషి చేయాలని కోరారు. అనిల్ ఆధ్వర్యంలో నూతనంగా పార్టీలోకి సమీర్, బాజీ, హఫీజ్, సుభాని, పవన్ కుమార్, స్వరాజ్, పుష్పరాజ్, వంశీ, ఆర్య, చందు, హరి, అమర్నాథ్, సంతోష్, ప్రేమ్ కుమార్, జనార్ధన్, సత్య, చంద్రశేఖర్, సాయి, శాంతిరాజ్, రామకృష్ణ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు రామచంద్ర ప్రసాద్, శిఖాబాలు, సతీష్, మదులాల్, నెల్లూరి రాజేష్, తన్నీరు గంగరాజు, అన్నే వెంకటేశ్వరరావు, మహంకాళి పాల్గొన్నారు.




## జనసైనికుడికి ఆర్థిక సాయం



ఎచ్చెర్ల (జనస్వరం) : ఎచ్చెర్ల నియోజకవర్గం, జి సిగడం మండలం, నిద్దాం పంచాయతీ సర్పంచ్ మీసాల రవికుమార్ పిలుపు మేరకు ఆ గ్రామానికి వెళ్ళి ఈ రోజు రెండు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతిశ్రీ. నిద్దాం గ్రామ పంచాయతీ పరిధిలో జనసైనికులు అయిన చౌదరి రమణ కుమారుడు గణేష్‌కి ఆక్సిడెంట్ ఐన విషయం తెలుసుకుని కాంతి శ్రీ గ్రామానికి వచ్చి ఆర్థిక సాయం అందించారు. అలాగే కర్రి గొల్లారాజు పెరాలిసిస్ తో బాధ పడుతున్నారు. ఈ విషయం తెలుసుకుని కాంతి శ్రీ గ్రామానికి వచ్చి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎర్నేన శ్రీరామ్మూర్తి బాలి నారాయణ రావు, ఎర్నెన గోవింద రావు మాస్టర్, దుర్గారావు, కాకర్ల బాబాజీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బైజూస్‌కు ఎంపికైన విద్యార్థికి ఘన సన్మానం



**రాయచోటి (జనస్వరం) :** రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ షైక్ హసన్ భాష ఆదేశాలతో పార్టీ కార్యాలయ సెక్రెటరీ షైక్ రియాజ్ నేతృత్వంలో బైజూస్ కు ఎంపికైన విద్యార్థి పగడాల రెడ్డి శేఖర్ ను జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాసులు సమక్షంలో పి. రెడ్డి శేఖర్ ను పూలమాలతో సత్కరించి, శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ రాయచోటి సాయి కళాశాలలో తల్లిదండ్రుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకుని ఆనందించే విధంగా ఉన్నత స్థాయికి ఎదగాలని పట్టుదలను గౌరవిస్తూ ఇటువంటి విద్యార్థి స్ఫూర్తితో మాధ్యమాలను ఆదర్శంగా తీసుకుని ప్రోత్సహిస్తూ విద్యార్థులు అందరూ ఉన్నత చదువులు చుదువుకుని విద్యారంగంలో ప్రతిఒక్కరూ పోటీతత్వంతో ఉన్నత స్థాయి చదువులతో ప్రతి ఒక విద్యార్థినులు, విద్యార్థులు రాణించాలని పేర్కున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామ శ్రీనివాసులు, షైక్ రియాజ్, మైనార్టీ నాయకులు మౌలానా రసిద్ అహ్మద్, మదన్ కుమార్ జనసైనికులు, ఖాసిమ్, సబీర్, నిజాం, అఫ్సర్ పాల్గొన్నారు.

## నుకలాపుపేటలో పవనన్న ప్రజాబాట



**ఎచ్చెర్ల (జనస్వరం) :** లావేరు మండలం గోవిందపురం పంచాయతీ నుకలాపుపేట గ్రామంలో జనసేన నాయకులు కరిమజ్జి మల్లీశ్వరావు ఆధ్వర్యంలో పవనన్న ప్రజాబాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కరిమజ్జి మల్లీశ్వారావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అలాగే గ్రామాల్లో వ్యవహరించాల్సిన తీరును ఆయన వివరించారు. గ్రామాల్లో పార్టీ మేనిఫెస్టో, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. అందుకు త్వరలోనే మండలాల వారిగా గ్రామ పర్యటనకు శ్రీకారం చుడతామన్నారు. అందేవిధంగా గ్రామ స్ధాయిలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలవడం జరిగిందన్నారు. జనసేన నాయకులు పోట్నూరు లక్ష్మునాయుడు మాట్లాడుతూ పవనన్న ప్రజాబాట ప్రారంభించి 87వరోజు సుదీర్ఘంగా ప్రజల దగ్గరకి వెళ్లి పలు కుటుంబాలను కలిసి మేనిఫెస్టో గురించి వివరంగా తెలియజేశారు. పవనన్న ప్రజాబాట తాము ప్రారంభించిన ప్రజలనుండి అపూర్వమైన స్పందన లభిస్తోందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఒక్క ఛాన్స్ జగన్ కి ఇచ్చాం అని ఓటేసిన వారెవరూ ఈసారి వైసీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరన్నారు. ఈ కార్యక్రమంలో సోమినాయుడు, అప్పారావు, గౌరి నాయుడు, తిరుపతిరావు.గంగాధర్, గ్రామం పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వీర మహిళలు జనసేన పార్టీని బలపరచాలి



**పాలకొల్లు (జనస్వరం) :** పాల కొల్లు నియోజకవర్గం జనసేన వీర మహిళా విభాగం నియోజ కవర్గ ముఖ్య సమావేశం వీరమహిళలు రియా, పద్మజ, ఝాన్సీల ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జనసేన స్టేట్ సహాయ కార్యదర్శి కారేపల్లి శాంతి ప్రియా, వీర మహిళా విభాగం కో –ఆర్డినేటర్స్ కాట్నం విశాలి, మధులత మాట్లాడుతూ జనసేన పార్టీ వీరమహిళా విభాగం తల్లిలాంటిదని ఇల్లు మహిళా ఎలా నడిపిస్తుందో అలాగే పార్టీలోని సభ్యులను కుటుంబ సభ్యుల్లా భావించి జనసేన పార్టీని బలపరచాలని చెప్పారు. అలాగే అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజల పక్షాన నిలబడి తప్పులను ప్రశ్నించాలని వారిని ఎదిరించి పోరాడాలని మహిళా విభాగం సభ్యులకు ఎప్పుడూ మేమంతా అండగా ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఈదా ప్రమీల, షేక్ వలియా బేగం, కొప్పిశెట్టి జ్వాల, పోతల సంధ్యారాణి, పాటబళ్ల రూప, లంకలపల్లి గంగా భవాని, పాలూరి భగవద్గిత, నదేశినీడి విజయకుమారి, మెడిచర్ల జ్యోతి, గొల్లపల్లి విజయలక్ష్మి, వర్ధినీడి వెంకట లక్ష్మి, ఆకుల మౌనిక, జద్దు గంగాభవాని, కందుకూరి విజయకుమారి, సామినేని వెంకట సత్యవతి, కొకర పర్తి దివ్య పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నుండి, దోమల బెడద నుండి ప్రజలను కాపాడండి

### జనసేన నాయకులు



**విజయనగరం (జనస్వరం) :** వర్షాకాలం కావటంతో విరివిగా వర్షాలు పడటంతో 27వ డివిజన్, జొన్నగుడ్డి ప్రాంతపు ప్రజలంతా మున్సిపల్ కార్పొరేషన్ నిర్లక్ష్యం వలన సీజనల్ వ్యాధుల భారినపడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 27వ డివిజన్ జనసేన కార్పొరేట్ అభ్యర్థి, జనసేన యువనాయకుడు లోపింటి కళ్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా దీనిపై మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు కు శుక్రవారం వినతిపత్రాన్ని జనసేన యువనాయకుడు కళ్యాణ్ ఇచ్చారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ 27వ డివిజన్, జొన్నగుడ్డి ప్రాంతం ప్రస్తుతం వర్షాలు విరివిగా పడుతుండంతో స్థానిక ప్రజలంతా సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని, కాలువల సరిగ్గా లేకపోవడంతో, కొన్నాళ్ళుగా మున్సిపల్ సిబ్బంది కాలువలు శుభ్రం చెయ్యట్లేదని, బ్లీచింగ్ అసలు వేయట్లేదని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వలన మా ప్రాంతపు ప్రజలంతా ఎక్కవగా దోమల బెడదతో జ్వరాలు, వివిధ అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. జనసేన వినతిని తమరు పరిశీలించి, మా27వ డివిజన్ ప్రాంతపు ప్రజల ఇబ్బందులను గమనించి, తక్షణమే మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందిచే కాలువలు క్లినింగ్, చేయించి, బ్లీచింగ్ వేసి, ముఖ్యంగా దోమలు పోయందుకు పొగ మందును వేసి, మున్సిపల్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వారిచే వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించాలని జనసేన పార్టీ తరుపున కోరుకుంటున్నామని తెలిపారు. ఈ వినతిని తక్షణమే పరిగణలోకి తీసుకొని 27వ డివిజన్ ప్రాంతపు ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు తమరు సహృదయంతో సహకరించాలని విన్నవించుకుంటామని మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్. మురళీమోహన్, పిడుగు సతీష్, రొయ్యి రాజు, కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, దువ్విరాము,బూడి వాసు పాల్గొన్నారు.

## ప్రణాళిక లేకుండా చేసిన చర్యల వల్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయి



### కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 67వ రోజున మూలాపేటలోని హిమాలయ స్కూల్ వీధి, బ్రాహ్మణవీధి ప్రాంతాలలో జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని పలుకరించి సమస్యల అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తీసుకొచ్చిన ఇసుక పాలసీ ప్రజలను దోచుకునే విధంగా ఉందని దుయ్యబట్టారు. ఈ మూడేళ్ళలో తొలి ఏడాది నూతన పాలసీ అంటూ ఒక ప్రణాళిక లేకుండా చేసిన చర్యల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉండే లక్షలాది భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడడమే కాకుండా ఇసుక ఆధారిత రంగా లన్నీ కుదేలైనాయన్నారు. ఈ వైసీపీ ఇసుక పాలసీ ఆ పార్టీ నాయకులకు కాసుల పంటగా మారిందని, నెల్లూరు పెన్నా తీరంలోని నాణ్యమైన ఇసుక చెన్నై, బెంగళూరుకి అక్రమంగా తరలిపోతోంది అని ఆరో పించారు. ఇసుక పాలసీలోని టోకెన్ వ్యవస్థలో పారదర్శకత లోపించిందని, ప్రభుత్వం అధికారికం గా రవాణాతో సహా కలుపుకుని చెప్పే ధరకి బహి రంగ మార్కెట్ లో ధరకి పొంతనే ఉండట్లేదన్నారు. గతంలో నెల్లూరు నగరంలో పెన్నా రీచ్ ల నుండి నగరంలో ఏ ప్రాంతానికైనా ఒక ట్రాక్టర్ ఇసుక 1500 నుండి 2000 రూపాయల లోపు లభిస్తే, ఇప్పుడు వైసీపీ పాలనలో 4500 నుండి 6000 రూపాయల వరకు అమ్ముతున్నారని అన్నారు. ఇంత లా ప్రజల్ని దోచుకుని రెవెన్యూ పెంచుకుంటున్న వైసీపీ ప్రభుత్వం ఆ డబ్బంతా ఏమి చేస్తోందని, ప్రతి మంగళవారం రాష్ట్ర ఆస్తులను తాకట్టు పెడు తూ ఎందుకు అప్పుకు వెళ్తుందని కేతంరెడ్డి ప్రశ్నించారు. జనసేన పార్టీ షణ్ముఖ వ్యూహంలో పారదర్శకమైన ఇసుక పాలసీకి పవన్ కళ్యాణ్ రూపకల్పన చేశారని, ప్రజలందరి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కాగానే పేదల ఇళ్ళ నిర్మాణానికి ఉచితంగా ఇసుకని పంపిణీ చేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదిలిలో సభ్యత్వ కిట్ల పంపిణీ



**పొదిలి (జనస్వరం) :** పొదిలి పట్టణం మూడవ వార్డు కాటువారిపాలెం నందు జనసేనపార్టీ నాయకులు సోము వెంకట్రావు మరియు జనసేన పొదిలి మండలం అధ్యక్షులు పెరిసోముల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ జనసేనపార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు జోరు వర్షానికి లెక్కచేకుండా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాదిక్, మార్కాపురం పట్టణ అధ్యక్షులు డాక్టర్ ఇమామ్ సాహెబ్, మార్కాపురం మండల అధ్యక్షులు తాటి రమేష్, లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ శైలజ, క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్లు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులు చేతుల్లో నడిమి వంక కాలువ

### అనంతపురం జనసేన నాయకులు



**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం అర్బన్ జనసేనపార్టీ ఇంచార్జ్, జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, నగర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు, బాధితులు కలిసి ఎమ్మార్వోకి బాధితుల పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అనంతపురం రూరల్ మండలం రాజీవ్ కాలనీ పంచాయతీలో సర్వే నంబర్ 53/2బీ, 532/సీ, 53/2డీ1, 53/2డీ2, భూమిలో ఐదుగురు సభ్యులు 2.50 సెంట్ల ప్రకారం 2008 సంవత్సరంలో వేసిన లేఔట్ ప్రకారం వారు ఇంటి స్థలాలు కొన్నారు. ఈ స్థలమునకు చెక్ బందిలో తూర్పు దిశన 40 అడుగుల రోడ్డు కలదు. ప్రస్తుతం ఈ స్థలంలో బాధితులు ఇల్లు కూడా నిర్మించుకుని కాపురం ఉంటున్నారు. అయితే వీరి ఇంటి స్థలమునకు తూర్పు భాగాన 40 అడుగుల రోడ్డును కొంతమంది అక్రమదారులు అక్కడ ఉన్న చెట్లను నరికి వేసి అనంతపురం నడిమి వంక (మురికినీటి కాలువను) పూడ్చి 40 అడుగుల రోడ్డు ను పూర్తిగా ఆక్రమించుకుని ప్లాట్లు వేసి బండలు నాటి కంచెను ఏర్పాటు చేశారు. దానిని గమనించి అక్కడ ఉన్న ప్లాట్ల యజమానులు అక్రమంగా 40 అడుగుల రోడ్డు మరియు వంక భూమిని ఎందుకు ఆక్రమిస్తున్నారు అని ప్రశ్నించగా వారిని భూ కబ్జాదారులు దౌర్జన్యంతో దుర్భాషలాడుతూ, కొట్టడానికి వస్తూ బెదిరించగా గతంలో ఉన్న ఎమ్మార్వోకి, పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సంవత్సరం రోజులుగా న్యాయపోరాటం చేశారు, కానీ ఎవరు సరిగా స్పందించకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. కోర్టువారు బాధితుల డాక్యుమెంట్లు అన్ని పరిశీలించి 40 అడుగుల రోడ్డుకు సంబంధించి శాశ్వత ఇన్ జంక్షన్ ఆర్డర్ మంజూరు చేశారు. కావున దయచేసి ఇప్పటికైనా వీటిని పరిశీలించి అక్రమార్కుల నుండి అన్యాక్రాంతమైన వంక భూమిని (మురికి నీటి కాలువ), 40 అడుగుల రోడ్డును పరిరక్షించాల్సినదిగా జనసేన పార్టీ తరఫున కోరారు. లేని పక్షాన బాధితుల పక్షాన జనసేన పార్టీ పోరాటానికి సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు సదానందం, గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు రోళ్ల భాస్కర్, కమటం వెంకటనారాయణ, కార్యదర్శులు విశ్వనాథ్, రాజేష్ కన్నా, సంపత్, లాల్ స్వామి, సంయుక్త కార్యదర్శిలు ఆకుల అశోక్, నెట్టిగంటి హరీష్, ఆకుల ప్రసాద్, రమణ, మంగళ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి సాకే మురళి, జిల్లా కార్యదర్శులు రాప ధనుంజయ్, కిరణ్ కుమార్, వాసగిరి మణికంఠ, సిద్దు సంయుక్త కార్యదర్శి విజయకుమార్, నాయకులు ముప్పూరి కృష్ణ, చిరు, నజీమ్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నా పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

## వేమూరు జనసేన నాయకులు

**వేమూరు (జనస్వరం) :** మండూరు గ్రామంలోని ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాల భవనం స్లాబ్ పెచ్చులు ఊడి విద్యార్థులకి ప్రమాదకరంగా ఉండటంతో స్థానిక జనసేన నాయకులు పరిశీలించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ పాఠశాల నూతన భవనం నిర్మించాలని మండలం విద్యాధికారి రవి కాంత్ ని కోరటం జరిగిందన్నారు. పిల్లల ప్రాణాలు పోయే పరిస్థితిలో ఈ పాఠశాల భవనాలు ఉంటే ఈ వైసీపీ ప్రభుత్వంకు పట్టింపు లేనట్లుంది. నాడు నేడు కార్యక్రమం అని ప్రభుత్వం గొప్పగా చెప్పడం చూస్తే ప్రజల్ని మభ్యపెట్టేవిధంగా ఉందన్నారు. ఒకసారి చుండూరు పాఠశాలను పరిశీలించి తగిన కొత్త భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండలం అధ్యక్షులు శ్రీరామమూర్తి, జిల్లా కార్యదర్శులు చేబ్రోలు బోడియ్య, సోమరౌతు అనురాధ, చుండూరు మం డలం ఉపాధ్యక్షులు దేవిరెడ్డి మహేష్, యాసం జగ దీష్, బత్తుల అనిల్, మనీష్, సాయి బాలాజీ, కెళం నాగయ్య, యాసం అనిల్, రెడ్డి శ్రీను, నాగూర్ జనసైనికులు పాల్గొన్నారు.



## సయ్యద్ దాదా పీర్ ఆర్థిక చేయూత



**ధర్మవరం (జనస్వరం) :** ధర్మవరం పట్టణం 40 వ వార్డ్ తారకరామాపురంకు చెందిన మైనారిటీ కుటుంబం సయ్యద్ దాదా పీర్ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తుండేవాడు. దురదృష్టవశాత్తు ఊపిరితిత్తుల సమస్య వలన చనిపోవడం జరిగింది. ఇటీవల సేవ్ ధర్మవరం కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి పర్యటిస్తుంటే దాదా పీర్ భార్య సయ్యద్ ఫక్రునిస. ఆమెకు భర్త చనిపోయి ముగ్గురు కూతుర్లు రుక్సన, ఫర్హాద్, అప్సన ఉన్నారని ప్రస్తుతం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. వారికి జనసేన పార్టీ తరపున 15 వేల రూపాయలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా వారికి తప్పకుండా అన్ని విధాలుగా సహాయం చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, వెంకటేశ్, కోటికి రామంజి, కడపల సుధాకర్ రెడ్డి, బండ్ల చంద్రశేఖర్, దాడితోట కృష్ణయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**ఒంగోలు (జనస్వరం) :** ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ సూచన మేరకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు వైరల్ ఫీవర్ నుండి త్వరగా కోలుకోవాలని ఒంగోలులోని మాత శిశు వైద్యశాల ఎదురు గల ఆంజనేయ స్వామి గుడిలో ఒంగోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ రాయపాటి, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు దండే అనిల్ కుమార్, ఆర్ కె నాయుడు ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు సుధాకర్ చంగళశెట్టి, నజీర్, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు తన్నీరు ఉష, ఆకుపాటి ఉష, 37 వ డివిజన్ అధ్యక్షులు నరహరి సాంబయ్య, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 49వ డివిజన్ అధ్యక్షులు మాల్యాద్రి నాయుడు మరియు జనసేన నాయకులు ఆంజనేయులు వల్లంశెట్టి, అరవింద్ బాబు ముత్యాల, ఈదుపల్లి గిరి, చెరుకూరి ఫణి, భూపతి రమేష్, నారాయణ, కన్న, ఈదుపల్లి నాగరాజు, బి.కోటి, అశోక్ గోపు, పసుపులేటి వాసు, నవీన్ మరియు వీర మహిళ సుంకర కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.




## పెన్షన్ అందని వికలాంగుడికి సాయం



**చిత్తూరు (జనస్వరం) :** కార్వేటినగరం మండలంలోని ఈస్ట్ ఏఏడబ్ల్యుకు చెందిన రాదయ్య అనే వ్యక్తికి సుమారు ఏడు నెలలుగా వేలిముద్రలు పడలేదంటూ రేషన్ బియ్యం అందక అవస్థలు పడుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయాన ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఇలాకాలో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని యుగంధర్ పొన్న అన్నారు. ఏడు నెలలుగా ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా పట్టించు కోకుండా అధికారులు ఉన్నారంటే ఎవరిని ప్రశ్నించాలంటూ యుగంధర్ అడిగారు. కార్వేటినగరం తహసిల్దార్ ఆఫీస్‌లో ఒక దివ్యాంగుడు (రాదయ్య) రోజూ గంటలకొద్ది తనకు సాయం చేయాలని కోరి, వేచి ఉన్నా ఏ అధికారి పట్టించుకోకుండా ఉండడం ఎంతవరకు న్యాయమని తెలిపారు. అయితే కార్వేటి నగరం తాసిల్దార్ రాధయ్యకు న్యాయం చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా రాజయ్యకు 25 కేజీల బియ్యము, నిత్యవసర సరుకులు పంపిణీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేశారు. జనసేన పార్టీ ఒక అక్షయపాత్ర అని, ఇది ఎల్లప్పుడూ నిరుపేదల చెంతకు వెళ్లి సేవలందిస్తుంది అని తెలియజేశారు. పరోపకారమే జనసేన పార్టీ లక్ష్యమని, ప్రజాసేవకు ఏమాత్రం వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, ఎక్కడ సమస్య ఉంటే, ఎక్కడ క్షోభ ఉంటే, ఎక్కడ అత్యవసరం ఉంటే అక్కడ జనసేన ఉంటుందని తెలిపారు. జనసేన అధికారంలోకి రాగానే దివ్యాంగులకు పదివేలు పెన్షన్ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శోభన్ బాబు, మండల ఉపాధ్యక్షురాలు సెల్వి, ఉపాధ్యక్షులు విజయ్, మండల బూత్ కన్వీనర్ అన్నామలై, ప్రధాన కార్యదర్సులు వెంకటేష్, నరసింహులు మరియు జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మహేంద్ర చందు, అరవింద్, ప్రవీణ్ , మునికృష్ణ, రాజు, జనసైనికులు మరియు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం ప్యాకెట్లు పంపిణీ



**మండపేట (జనస్వరం) :** జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కపిళేశ్వరపురం మండలం అద్దంకివారిలంక ముంపు ప్రాంతాల్లో మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ పర్యటించారు. గ్రామంలో 800 మంది కుటుంబాలకు 5కేజీల బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది రోజులుగా లంకలన్నీ వరద ముంపులోనే ఉన్నాయన్నారు. వారిని ఆదుకోవడానికి వేగుళ్ళ లీలాకృష్ణ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి సహాయక చర్యలు చేపట్టారు. పంటలు నష్టపోవడంతో కన్నీరు మున్నీరైన రైతులు తమ గోడును ఆయనకు వినిపించారు. అద్దంకి వారిలంక లోని గ్రామాలు పూర్తిగా నీట మునిగి దిక్కు తోచని స్థితిలో ఎదురు చూస్తున్నారని చెప్పారు. వరదల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే పూర్తి సహాయం చేయాలని డిమాండ్ చేసారు.

## క్యాన్సర్ బాధితురాలికి నిత్యావసర సరుకులు అందజేత



**అరకు (జనస్వరం) :** నియోజకవర్గ కేంద్రం పరిధిలోగల మాడగగడ పంచాయితీ పరిధిలో బెంజిపుర్ గ్రామంలో క్యాన్సర్‌తో లక్ష్మి బాధ పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక జనసేన నాయకులు పరామర్శించారు. అనంతరం బాధితురాలికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ బాధితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా దురియా, రామకృష్ణ, అలంగి, రాజ్ భారత్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ల్యాబ్ పరికరాలు అందజేత




**వేమూరు (జనస్వరం) :** వేమూరు మండలం, చావలి గ్రామం జెడ్పీహెచ్ స్కూల్ కి జనసేన పార్టీ ప్రోత్సహంతో అనంతపురం ఆర్డీటీ రూరల్ సంస్థ ద్వారా సోమారౌతు, బ్రహ్మం ఆధ్వర్యంలో సైన్స్ లాబ్ కి కావలసిన పరికిరాలు అందించడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులు అని, అందరూ క్రమశిక్షణతో చదవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ స్కూల్‌కి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు తమ లక్ష్యం దిశగా పయనించేలా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చావలి జనసేన నాయకులు విష్ణుమొలకల శ్రీనివాస్, తాడికొండ శివరాం కృష్ణ, వుసా రాజేష్, బాజి, పద్దయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలవరం వంతెన నుండి ప్రజలు ప్రాణాలు కాపాడాలి అక్కల రామమోహనరావు (గాంధీ)



**మైలవరం (జనస్వరం) :** జి. కొండూరు కవులూరు రోడ్డులో బుడమేరు పోలవరం వంతెన శిథిలావస్థకు చేరిందని వంతెన సైడు భాగం సపోర్ట్ గా ఉండే రైలింగ్ 3 సంవత్సరాలు క్రితం పడిపోవడం వలన ప్రజలకు ప్రాణాలు అరచేతిలో పెటుకోని ప్రయాణం చేయవలసి వస్తుందని మైలవరం ఇంచార్జ్ అక్కల రామమోహనరావు (గాంధీ) అన్నారు. గతంలో అధికారులు దృష్టికి జనసేన పార్టీ తరుపున తీసుకువెళ్లటం జరిగింది కానీ అధికారులు పటించుకోవడం లేదన్నారు. తక్షణమే వంతెన మరమ్మతులు చేయాలని కవులూరు రోడ్డు బాగు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలకమిటీ మెంబెర్స్, బుల్లా రాజు, కిషోర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**చీపురుపల్లి (జనస్వరం) :** మెరక ముడిదాంలో రేగిడి రాము జనసేన పార్టీ సీని యర్ నాయకులు కొద్దిరోజులు క్రితం అకాల మరణం చెందారు. స్థానిక జనసేన నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ధర్యాన్ని ఇచ్చారు. జనసేన నాయకులు జమ్ము ఆదినారాయణ మాట్లాడుతూ జనసేన సైనికులు అందరూ కలిసి ఎన్నారైలు కలసి ఇచ్చిన సహాయం 32000వేలు చెక్కును రేగిడి లక్ష్మణ బంటుపల్లి శంకరరావు, స్థానిక జడ్పీటీసీ కాండిడిట్ సాసుబిల్లి రామునాయుడు ఆధ్వర్యంలో వాళ్ళ కుటంబానికి అందజేశారు. వారి ఇద్దరు పిల్లలకు సరిపడా చదువు నిమిత్తం పుస్తకాలు కిట్టును అందజేశారు. అంతేకాకుండా పిల్లల చదువు పూర్తి అయినంతవరకు పుస్తకాలను పూర్తిగా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిగ తవిటినాయుడు, సిగ రమణ, చీపురుపల్లి కిరణ్ కుమార్, దేబార్కి మోహన్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఎగ్గొట్టి జెల్లుకి వెళ్లిన చరిత్ర వెల్లంపల్లి కుటుంబానిదే

**- 2019లో మీ ఆస్తులు ఎంత ఈ రోజు మీ ఆస్తులు ఎంత?**

**- విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్**




**విజయవాడ (జనస్వరం) :** డబ్బులు ఎగ్గొట్టి జెల్లుకి వెళ్లిన చరిత్ర వెల్లంపల్లి కుటుంబానిదే, 2019లో మీ ఆస్తులు ఎంత ఈ రోజు మీ ఆస్తులు ఎంత? అని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్‌ను సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం నుండి నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చి మా ఆస్తులు అమ్ముకొన్నామని, మా వల్ల ఎవరైనా లాభపడ్డారే గాని పైసా నష్టం జరగాలేదని, వడ్డీ కాదు మొత్తానికే సున్నాం పెట్టి ఎగ్గొట్టి ఐపిలు పెట్టిన చరిత్ర ఎవరిదో వన్ టౌన్‌లో అందరికీ బాగా తెలుసునని, డబ్బులు ఎగ్గొట్టి జెల్లుకి వెళ్లిన చరిత్ర వెల్లంపల్లి కుటుంబాని దేనని, మరిచిపోతే చెప్పండి.. ఎఫ్ఐఆర్ కాపీలు పంపిస్తానని, జేపీ వెంచర్స్ 2021లో మీ సోదరుడుపై 420 కేసు పెట్టింది నిజం కాదా అని ? వెల్లంపల్లి శ్రీనివాస్ మీరు మంత్రిగా ఉన్నప్పుడు మీ సహాయ సహకారాలతో ఇసుక కాంట్రాక్టులు ఇప్పిస్తామని మాయ చేసి కోట్లు దండుకున్న మాట నిజం కాదాఅని, ఆ ఎఫ్ఐఆర్ భవానిపురం లోనే నమోదైందని,మీకు దమ్ముంటే 2019లో మీ ఆస్తులు ఎంత ఈ రోజు మీ ఆస్తులు ఎంత అమ్మవారి గుడిలో ప్రమాణం చేసి వాస్తవాలు బయటకు చెప్పాలని, దేవాలయాలు దోచేసిన డబ్బుని నేడు విరాళాలు ఇస్తున్నారంటే అంతకన్నా పాపం ఏమైనా ఉందా అని, మీ పాపాన్ని పదిమందికి పంచే దుర్మార్గమైన పని చేస్తున్నారని, మేము నీతి నిజాయితీలతో ఉన్నాము కాబట్టే రోడ్డు మీద తిరుగుతూ ప్రజల్లో మమేకమవుతున్నామని, మా ఉద్యమాలు బలమైనవి కాబట్టే మీరు మాజీ మంత్రి అయ్యారని, మా ఉద్యమాల్లో నిజాయితీ ఉంది కాబట్టే ప్రజలు ఆదరిస్తున్నారని, మా ప్రతీ ఉద్యమం విజయవంతమైందని, బ్రాహ్మణ వీధిలో కొత్తగుళ్ళు, ఎస్‌కేపీవీ హిందూ హై స్కూల్ ఎయిడెడ్ విద్యా వ్యవస్థ గానే కొనసాగాలని, భోగవల్లి సత్రం భూములు కావచ్చు, గాలిబ్ సాహెబ్ దర్గా భూములు కావచ్చు, వస్త్రలత అంశం కావచ్చు ఏ పోరాటం అయినా మీ మీద విజయం సాధించామని, పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు నువ్వు ముసుగు వేసుకొని చేసే అవినీతి పనులు తెలిసిపోయాయని, మీ ముసుకు బయటపడిందని, రాబోయే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో వెల్లంపల్లి ని ఓడిస్తానని, మాజీ శాసన సభ్యుడిని చేసి నీ రాజకీయ జీవితానికి గోరే కడతానని, అవాస్తవాలు ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేసి కోర్టు మెట్లు వెల్లంపల్లి శ్రీనివాసరావుని ఎక్కిస్తానని హెచ్చరించారు.

## శ్రీకాళహస్తిలో జనసేన పార్టీలోకి చేరికలు



**శ్రీకాళహస్తి (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై శ్రీకాళహస్తి నియోజకవర్గం, రేణిగుంట పట్టణంలో దాదాపు 100 మంది యువకులు జనసేన పార్టీలో చేరడం జరిగింది. స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసిన బాలాజీ, శంకర్, సాయి చందు అధ్వర్యంలో యువత జనసేన పార్టీలో చేరారు. అందరికీ నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా, జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు డాక్టర్. హరి ప్రసాద్ హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రీకాళ హస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు పార్థసారధి, ఆనంద్, త్యాగరాజులు, ఉమా మహేశ్వరి, భాగ్య లక్ష్మి, జ్యోతి, చందు చౌదరి, గిరీష్, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి అరకు జనసేన నాయకులు పరామర్శ



**అరకు (జనస్వరం) :** కిడ్నీ బాధితుడు మజ్జి అర్జున్‌కి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ ఎంపిటిసి సాయిబాబా దురియా. అల్లంగి రామకృష్ణ. కిలో రాజ్ భరత్, గతం లక్ష్మణరావు, పుంకురు రౌతు జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. శనివారం పదిగంటల సమయమును జనసేన పార్టీ బృందంగా ఏర్పడి అరకు నియోజకవర్గ కేంద్రం జడ్పీ కాలనీలో కిడ్నీ బాధితులు అయిన మజ్జి అర్జున్ ఇంటి వద్దకు వెళ్లి పరామర్శిస్తూ, జనసేన ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వన్నెపూడి గ్రామంలో సొంత ఖర్చులతో రోడ్డు వేయించిన జనసైనికులు



**పిఠాపురం (జనస్వరం) :** గొల్లప్రోలు మండలం వన్నెపూడి గ్రామంలో స్కూల్ రోడ్డు కూడా పట్టించుకోని పరిస్థితి ఉందని స్థానికులు వాపోతున్నారు. అధికారులకు పలుమార్లు విన్నపం చేసినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. వన్నెపూడి గ్రామ జనసైనికులు తమ సొంత ఖర్చుతో ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళే రోడ్డు మార్గంలో గ్రావెల్ తోలించి పాఠశాల రోడ్డు మార్గం వేసి తమ ఔదర్యాన్ని చాటుకున్నారు. జనసైనికులు తలపెట్టిన ఈ శ్రమదానానికి జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి భాగాస్వామ్యులుగా అయ్యారు. స్కూల్ పిల్లలు నడిచే రోడ్డుకూడా వేయలేక పోయిన ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి గుడ్ మార్నింగ్ సీఎం సార్ అనే కార్యక్రమం తలపెట్టడం జరిగిందన్నారు. నాడునేడు కార్యక్రమంలో స్కూల్ అభివృద్ధికి లక్షలు సొమ్ము రిలీజ్ చేసుకుని పైపైన మెరుగులు దిద్ది సొమ్ముని దుర్వినియోగం చేసారుగాని రోడ్డును నిర్మాణం చేయలేక పోయారన్నారు. తదుపరి స్కూల్ సందర్శించిన ఎస్ కుమారి పౌష్టికాహారంపై ఉపాధ్యాయులను ఆరా తీసారు. పెరిగే పిల్లలకు సరైన ఆహారం అందించడంలో ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని స్కూల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, మరణించిన కౌలు రైతుల కుటుంబానికి అండగా ఉంటున్న కార్యక్రమం కోసం ప్రజలకు తెలియజేయాలన్నారు. గొల్లప్రోలు మండల అధ్యక్షులు అమరాది వల్లి రామకృష్ణ, పీఎస్ఎన్ మూర్తి, దొడ్డిపట్ల గణేష్, దొడ్డిపట్ల రాంబాబు, పచ్చిపాల శివ, పచ్చి పాల దత్త, బొల్లు రాజా, మొయిళ్ళ శివగంగా, గొల్లపల్లి కృష్ణర్జున, దొడ్డిపట్ల వీరకృష్ణ, మేళం దత్త, యర్రా సతీష్, దేగల స్వామి, అడబాల వీర్రాజు, గ్రామస్తులు, జనసైనికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ నియోజకవర్గ జనసైనికుల ఆత్మీయ సమావేశం



**కొల్లాపూర్ (జనస్వరం) :** కొల్లాపూర్ నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న క్రియాశీలక సభ్యులకు కిట్ల పంపిణీ కార్యక్రమం చేశారు. జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు కొల్లాపూర్ నియోజకవర్గ నాయకులు బైరపోగు సాంబశివుడు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి ఒక్క సభ్యునికి సభ్యత్వాలు నమోదు చేయించిన కో-ఆర్డినేటర్స్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. అదే విధంగా యువతను కేవలం రాజకీయ నాయకుల లబ్ది కోసం మాత్రమే వాడుకుంటున్నారు. యువతకు వారి వారి ఆశయం, లక్ష్యాలను నెరవేర్చే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిపోయిందన్నారు. యువతకు పెద్ద పీట వేస్తుంది తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఒక్క జనసేన పార్టీ మాత్రమే అని అన్నారు. యువత ఇకనైనా మేలుకొని, స్వార్థ రాజకీయాలను ఎండగట్టాలి. పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను, యువత పట్ల జనసేన బలంగా నిలబడుతుందని దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ వింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్య, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు తల్లారి సాంబశివుడు, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ వర్కింగ్ కమిటీ సభ్యులు తల్లారి మల్లేష్, కోడెర్ మండల నాయకులు పోలోజు రఘు, జనసైనికులు ఫారూఖ్, సుల్తాన్, రవి తేజ, నాగరాజు, అంజి, శేఖర్, మాసుం, వడ్డేమాన్ లక్ష్మణ్, బాలాజీ, అంజి, సైదులు, అరవింద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమస్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl